**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 61 సోమవారం, సెప్టెంబరు 30, 2024 ఎడిటర్: పి. వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2


## అశోక్ చవాన్‌లా దొరికావు

**::: సీఎం రేవంత్‌పై కేటీఆర్ ట్వీట్**



హైదరాబాద్:'బావమరిదితో లీగల్ నోటీసు పంపితే నీ అక్రమ దందాల గురించి మాట్లాడుడు బంద్ చేస్తా అనుకుంటున్నావా?'అని సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ మేరకు కేటీఆర్ ఆదివారం(సెప్టెంబర్29) ఎక్స్(ట్విటర్)లో ఒక పోస్టు చేశారు. 'ఆదర్శ్ కుంభకోణంలో మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చవాన్‌ల్లా నువ్వు దొరికావు. నీ రాజీనామా తప్పదు. బావమరిదికి అమృతం పంచి, పేదలకు విషం ఇస్తుంటే చూస్తూ ఊరుకోం.సీఎం ఆధ్వర్యంలో ఉన్న శాఖలోనే ఆయన బావమరిది శోద కంపెనీకి రూ.1,137 కోట్ల టెండర్ కట్టబెట్టింది నిజం.అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్స్ 7,11,13ని సీఎం ఉల్లంఘించారు. శోద కంపెనీ గత రెండు సంవత్సారాలుగా రెండు కోట్లు మాత్రమే లాభం ఆర్జించిన ఒక చిన్న కంపెనీ.ఈ కుంభకోణంలో ఢిల్లీలో ఉన్న నీ బీజేపీ దోస్తులు కూడా నిన్ను కాపాడడం కష్టమే.ఈ దేశంలో న్యాయవ్యవస్థ బలంగా, నిజాయితీగా ఉన్నది'అని కేటీఆర్ ట్వీట్‌లో పేర్కొన్నారు.




# మహిళల ఆరోగ్య సంరక్షణే ధ్యేయం

**వారు బాగుంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది**

**నగరవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం సంతోషం**

**'పింక్ పవర్ రన్'లో సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్ , సెప్టెంబరు 29 : మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం కూడా ఆరోగ్యంగా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మహిళల ఆరోగ్య సంరక్షణకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఈఐఎల్), సుధారెడ్డి ఫౌండేషన్ సంయుక్తంగా గచ్చిబౌలి స్టేడియం వద్ద నిర్వహించిన 'పింక్ పవర్ రన్'లో రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ఈ పరుగులో విజేతలను సీఎం రేవంత్ సత్కరించారు. ఈ సందర్భంగా

(మిగతా 2వ పేజీలో)

## మహిళా సమాఖ్యలతో బస్సులు కొనిపిస్తాం..

**వాటిని ఆర్టీసీకి అద్దెకు తీసుకుంటాం**

**త్వరలో ఆర్టీసీలో ఉద్యోగ ఖాళీల భర్తీ**

**దశలవారీగా 2400 ఎలక్ట్రిక్ బస్సులు**

**మంత్రి పొన్నం ప్రభాకర్**



కరీంనగర్, లింగాలఘణపురం, సిద్దిపేట అర్బన్, సెప్టెంబరు 29 : రాష్ట్రంలోని మహిళా సమాఖ్యలచే బస్సులను కొనుగోలు చేయించి అద్దె ప్రాతిపదికన ఆర్టీసీకి నడిపించనున్నామని, ఆ మేరకు మెప్మాతో సంప్రదింపులు జరుపుతున్నామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆదివారం కరీంనగర్, జనగామ జిల్లా లింగాలఘణపురంలో జరిగిన కార్యక్రమాల్లోనూ, సిద్దిపేటలో మీడియాతోనూ ఆయన మాట్లాడారు. కరీంనగర్-జేబీఎస్ మార్గంలో తిరిగే 35 ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సులను కరీంనగర్‌లో ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి, మేడిపల్లి సత్యం, సంజయ్‌కుమార్‌లతో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కరీంనగర్‌లో త్వరలోనే

(మిగతా 2వ పేజీలో)



## వరద సహాయక చర్యలు భేష్!

**ఆర్మీ జనరల్ రాకేష్ మనోచాకు సీఎం కృతజ్ఞతలు**



## రేపు తిరుమలకు పవన్ కల్యాణ్

**2న శ్రీవారిని దర్శించుకోనున్న డిప్యూటీ సీఎం**

**లడ్డూ కౌంటర్, వెంగమాంబ కాంప్లెక్స్ పరిశీలన**

**3న దీక్ష విరమణ.. తిరుపతిలో వారాహి సభ**



## శభాష్ తెలంగాణ!

**మొక్కలు నాటడంలో రాష్ట్ర ప్రజల చొరవ అభినందనీయం**

**'ఏక్ పేడ్.. మా కే నామ్' లక్ష్యాన్ని మించారు**

**'మన్ కీ బాత్'లో ప్రధాని అభినందనలు**

**నాలుగేళ్లుగా ప్రతిరోజూ ఓ మొక్క నాటిన కేఎన్ రాజశేఖర్‌పై ప్రధాని ప్రశంసలు**

**పదేళ్ల మన్ కీ బాత్‌పై మోదీ భావోద్వేగం**

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29 : లక్ష్యాన్ని మించి మొక్కలు నాటిన తెలంగాణ ప్రజలపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. 'ఏక్ పేడ్ మా కే నామ్' (అమ్మ పేరిట ఒక మొక్క) కార్యక్రమంలో భాగంగా రికార్డు స్థాయిలో మొక్కలు నాటారని పేర్కొంటూ రాష్ట్ర ప్రజలకు అభినందనలు తెలిపారు. దేశ ప్రజల్ని ఉద్దేశించి రేడియోలో మోదీ మాట్లాడే 'మన్ కీ బాత్' తాజా ఎపిసోడ్ ఆదివారం ప్రసారమైంది. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రారంభించిన 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమాన్ని ఈ సందర్భంగా మోదీ ప్రస్తావించారు. ప్రజల భాగస్వామ్యానికి ఈ కార్యక్రమం చక్కని ఉదాహరణని, ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. తెలంగాణకు చెందిన కేఎన్ రాజశేఖర్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ.. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా ఆయన నాలుగేళ్లుగాప్రతి రోజు ఒక మొక్క నాటారని, రాజశేఖర్‌కు ఉన్న నిబద్ధత తనతోసహా అందరినీ ఆశ్చర్య పరుస్తుందని మోదీ తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని రాజశేఖర్ ఒక ఉద్యమంలాగా, కఠినమైన వ్రతంలా నిర్వహించారని కొనియాడారు. ఈ ఏడాది ప్రమాదానికి గురైన తర్వాత కూడా ఆయన తన దృఢ సంకల్పాన్ని వదలకపోవడం అత్యంత గొప్ప విషయని ప్రశంసించారు. రాజశేఖర్‌కు హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు. తెలంగాణ, ఉత్తరప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు

(మిగతా 2వ పేజీలో)



## హెజ్‌బొల్లా అగ్రనేత హతం

**క్షిపణి దాడుల్లో నబీల్ మృతి.. లెబనాన్‌పై కొనసాగుతున్న దాడులు**

## చంద్రబాబు దీనికన్నా వేరే సాక్ష్యం కావాలా?.. లడ్డూ వివాదంపై వైఎస్ జగన్



తాడేపల్లి : సత్యమేవ జయతే అంటూ వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ట్వీట్ చేశారు. లడ్డూ ప్రసాదంపై మాట మార్చిన ఈవో, చంద్రబాబుపై ఎక్స్ వేదికగా వైఎస్ జగన్ వీడియోలు పోస్ట్ చేశారు. దీని అర్థం ఏంటి చంద్రబాబు? దీని కన్నా వేరే సాక్ష్యం కావాలా? అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు. కాగా, సెప్టెంబర్ 18వ తేదీన సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.తిరుమల లడ్డూలో'యానిమల్ ఫ్యాట్ కలిసిందంటూ కొత్త వివాదానికి తెరలేపారు. "భక్తులకు పెట్టే ప్రసాదం అపవిత్రం చేసే విధంగా ఉంది, ఓసారి బాధేస్తుంది నాసిరకమైన ఇంగ్రిడియంట్స్ కాకుండా యానిమల్ ఫ్యాట్ కూడా వాడారు"అని చంద్రబాబు అసత్యాలు వల్లివేశారు. సెప్టెంబర్ 22వ తేదీన చంద్రబాబు మరోసారి మాట్లాడుతూ.. తిరుమలకు నాలుగు నెయ్యి ట్యాంకర్లు వచ్చాయని, దానిని వాడారని చంద్రబాబు మళ్లీ అబద్ధాలను

(మిగతా 2వ పేజీలో)

# హెజ్‌బొల్లా అగ్రనేత హతం



జెరూసలేం: లెబనాన్ మిలిటెంట్ గ్రూప్ హెజ్‌బొల్లాకు మరో ఎదురు దెబ్బ తగిలింది. శనివారం ఇజ్రాయెల్ సైన్యం దాడిలో సంస్థ సెంట్రల్ కౌన్సిల్ డిప్యూటీ హెడ్ నబీల్ కౌక్ మరణించారు. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ సైన్యం ఆదివారం వెల్లడించింది. కౌక్ మృతిని హెజ్‌బొల్లా ధ్రువీకరించింది. దీంతో గత వారం రోజుల్లో ఇజ్రాయెల్ దాడుల్లో హతమైన హెజ్‌బొల్లా ముఖ్యుల సంఖ్య ఏడుకు పెరిగింది!

హెచ్‌బొల్లా చీఫ్ హసన్ నస్రల్లా శుక్రవారం ఇజ్రాయెల్ భీకర బాంబు దాడిలో మృతిచెందడం తెలిసిందే. ఆయనతో పాటు ఇద్దరు అగ్రశ్రేణి కమాండర్లు కూడా మరణించారు. దాంతో హెజ్‌బొల్లా పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కౌక్ 1980ల నుంచి హెజ్‌బొల్లాలో చురుగ్గా పని చేస్తూ అగ్ర నేతగా ఎదిగారు. 2006లో దక్షిణ లెబనాన్‌లో ఇజ్రాయెల్‌తో జరిగిన యుద్ధంలో హెజ్‌బొల్లా మిలటరీ కమాండర్‌గా పనిచేశారు. మీడియాలో తరచుగా కనిపిస్తూ రాజకీయ, భద్రతాపరమైన అంశాలపై అభిప్రాయాలు వెల్లడించేవారు. హెజ్‌బొల్లా చీఫ్‌గా నస్రల్లా బంధువు హాషీం సైఫుద్దీన్ దాదాపుగా ఖరారైనట్టు సమాచారం.

**జోర్డాన్‌పై మిస్సైల్ దాడి!**

మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు నానాటికీ పెరిగిపోతున్నాయి. జోర్డాన్‌పైనా క్షిపణి దాడి జరిగింది. భారీ క్షిపణి ఒకటి బహిరంగ ప్రదేశంలో పడిపోయినట్లు జోర్డాన్ సైన్యం వెల్లడించింది. ఇది లెబనాన్ నుంచి దూసుకొచ్చినట్లు తెలిపింది. ఈ ఘటనలో ఎలాంటి నష్టం వాటిల్లలేదని ప్రకటించింది. మధ్య ప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతలపై ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫతా ఎల్%-%సిసీ ఆందోళన వ్యక్తంచేశారు.

**ఇరాన్ గూఢచారి ఇచ్చిన పక్కా సమాచారంతోనే...!**

లెబనాన్ రాజధాని బీరుట్‌లో ఓ భవనం కింద భారీ నేలమాళిగలో దాక్కున్న హెజ్‌బొల్లా చీఫ్ హసన్ నస్రల్లాను ఇజ్రాయెల్ సైన్యం మట్టుబెట్టడం తెలిసిందే. ఇరాన్ గూఢచారి ఇచ్చిన కచ్చితమైన సమాచారంతోనే నస్రల్లా జాడను గుర్తించినట్లు ఫ్రెంచ్ పత్రిక లీ పారిసీన్ వెల్లడించింది. అండర్‌గ్రౌండ్‌లో హెజ్‌బొల్లా సీనియర్ సభ్యులతో నస్రల్లా సమావేశం కాబోతున్నట్లు సదరు గూఢచారి ఇజ్రాయెల్‌కు ఉప్పందించాడని తెలిపింది. నస్రల్లా మృతిపై ఇరాన్‌లో నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఆదివారం జనం వేలాది మంది వీధుల్లోకి వచ్చారు. అమెరికాకు, ఇజ్రాయెల్‌కు చావు తప్పదంటూ నినాదాలు చేశారు. పార్లమెంట్ సభ్యులు కూడా నిరసనల్లో పాల్గొన్నారు. 1980వ దశకం నుంచి హెజ్‌బొల్లాకు ఇరాన్ అండగా నిలుస్తున్న సంగతి తెలిసిందే.

**సిరియాపై అమెరికా దాడులు... 37 మంది మిలిటెంట్లు హతం**

బీరుట్: సిరియాపై అమెరికా సైన్యం విరుచుకుపడింది. ఆదివారం 2 దఫాలుగా దాడులకు దిగింది. వీటిలో తీవ్రవాద ఇస్లామిక్ స్టేట్ గ్రూపు, అల్ ఖైదా అనుబంధ సంస్థకు చెందిన 37 మంది మిలిటెంట్లు హతమైనట్టు ప్రకటించింది. మృతుల్లో ఇద్దరు సీనియర్ మిలిటెంట్లు ఉన్నారని వెల్లడించింది. అల్ ఖైదా అనుబంధ హుర్రాస్ అల్ దీన్ గ్రూప్‌కు చెందిన సీనియర్ మిలిటెంట్‌తో పాటు మరో ఎనిమిది మందిని లక్ష్యంగా చేసుకుని మంగళవారం వాయవ్య సిరియాపై దాడి చేసినట్లు అమెరికా తెలిపింది. సెంట్రల్ సిరియాలోని మారుమూల అజ్ఞాత ప్రదేశంలో ఉన్న ఐఎస్ శిక్షణా శిబిరంపై ఈ నెల 16న పెద్ద ఎత్తున వైమానిక దాడులు నిర్వహించారు. ఈ దాడిలో నలుగురు సిరియా నేతలతో సహా 28 మంది మిలిటెంట్లు హతమయ్యారు. అమెరికా ప్రయోజనాలతో పాటు తమ మిత్రదేశాలు, భాగస్వాములకు వ్యతిరేకంగా కార్యకలాపాలు నిర్వహించే ఐసిస్ సామర్థ్యాన్ని ఈ వైమానిక దాడి దెబ్బతీస్తుందని సైన్యం పేర్కొంది. 2014లో ఇరాక్, సిరియాలను చుట్టుముట్టి, పెద్ద భూభాగాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్న అతివాద ఐఎస్ గ్రూపు తిరిగి రాకుండా నిరోధించడానికి సిరియాలో సుమారు 900 మంది అమెరికా దళాలు ఉన్నాయి. ఇవి ఇరాన్ మద్దతు గల మిలిటెంట్ గ్రూపులున్న వ్యూహాత్మక ప్రాంతాలకు కొద్ది దూరంలోనే ఉన్నాయి.

**దాడుల్లో 69 మంది మృతి**

లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులకు ఫుల్‌స్టాప్ పడటం లేదు. వేర్వేరు ప్రాంతాల్లో ఇజ్రాయెల్ ఆదివారం చేసిన దాడులతో 69 మంది చనిపోగా 76 మంది గాయపడినట్లు లెబనాన్ తెలిపింది. ఒక్క బెకా లోయపై దాడుల్లో 21 మంది మరణించగా 50 మంది వరకు గాయపడ్డారని, అయిన్ అల్ డెల్బ్ గ్రామంపై జరిగిన దాడిలో 24 మంది చనిపోయారు.

## శివరాజ్ చేతికి సింగ్‌కు బీజేపీ పగ్గాలు?

### ఆరెస్సెస్, పార్టీ వర్గాల మద్దతు
### సుదీర్ఘ రాజకీయ, పాలన అనుభవం
### సవాళ్లను ఎదుర్కోవడంలో దిట్టగా పేరు



న్యూఢిల్లీ, సెప్టెంబరు 29: భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డా స్థానంలో పార్టీ పగ్గాలు ఎవరికి అప్పగిస్తారనేది ఆసక్తికరంగా మారింది. పార్టీ అధ్యక్ష పదవికి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్(65) పేరును ఆర్ఎస్సెసతో పాటు బీజేపీలోని పలు వర్గాలు సమర్థించినట్లు తెలుస్తోంది. ప్రశాంతంగా ఉండే తత్వం, రాజకీయ చతురతకు తోడు అసాధారణ మీడియా మేనేజ్‌మెంట్ నైపుణ్యాలు ఉన్న ఆయన బలమైన పోటీదారుగా నిలిచారు. మూడు దశాబ్దాలకు పైగా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న శివరాజ్ సింగ్.. క్లిష్టమైన సవాళ్లను సైతం ఎదుర్కోగలనని నిరూపించుకున్నారని, అధ్యక్ష పదవి కోసం పోటీపడుతున్న ఇతర నాయకుల్లో ఎవరికీ ఈ లక్షణాలు లేవని ఆరెస్సెస్ వర్గాలు చెబుతున్నాయి. పార్టీ జాతీయ అధ్యక్ష పదవికి ఇప్పటివరకూ చర్చించిన నేతల్లో చౌహాన్ అత్యుత్తమ ఎంపికని, ఆయనకున్న ప్రజాదరణకు తోడు విస్తృతమైన అనుభవంతో పార్టీకి మరింత ప్రయోజనం చేకూరుతుందని తెలిపాయి. బీజేపీతో పాటు సంఘ్‌తో ఆయనకున్న దశాబ్దాల నాటి అనుబంధం కూడా పరిగణనలోకి తీసుకొనే అవకాశం ఉందని అభిప్రాయపడ్డాయి. ఆరెస్సెస్‌లో అజాతశత్రువుగా పేరొందిన శివరాజ్‌కున్న పోరాడే తత్వం, శ్రేణుల్లో ఏకాభిప్రాయాన్ని సాధించే నేర్పు జాతీయ స్థాయిలో బీజేపీని నడిపించే నాయకుడికి ఉండాల్సిన కీలక నైపుణ్యాలని ఆరెస్సెస్ ప్రముఖుడు ఒకరు అభిప్రాయపడ్డారు.

## శెభాష్ తెలంగాణ!

లక్ష్యానికి మించి మొక్కలు నాటి సరికొత్త రికార్డు సష్టించాయని మోదీ తెలిపారు. బుధవారం నాటికి దేశవ్యాప్తంగా 80 కోట్ల మొక్కలు నాటడం ద్వారా లక్ష్యాన్ని సాధించామని కేంద్ర పర్యావరణ శాఖ తెలిపిందని గుర్తు చేశారు. ప్రజలు మసాలా వార్తలు, నెగెటివ్ విషయాల పట్ల మాత్రమే ఎక్కువ ఆసక్తి చూపుతారన్న అభిప్రాయాన్ని మన్ కీ బాత్ తప్పని నిరూపించిందని మోదీ పేర్కొన్నారు. పాజిటివ్ వార్తలు, స్ఫూర్తిదాయక కథనాలనే ప్రజలు ఇష్టపడతారని అది నిరూపించిందన్నారు. మన్ కీ బాత్‌కు పదేళ్లు పూర్తయ్యాయని గుర్తు చేస్తూ.. తాజా ఎపిసోడ్‌తో తాను భావోద్వేగానికి గురవుతున్నానన్నారు. ఇటీవల తన అమెరికా పర్యటనలో ఆ దేశ ప్రభుత్వం భారత్‌కు చెందిన పలు ప్రాచీన కళాఖండాలను తనకు తిరిగి అప్పగించిందని, వీటిలో కొన్ని 4,000 ఏళ్ల కిందటివని మోదీ తెలిపారు.

**గత ప్రభుత్వాలకు ఓ ప్రణాళిక లేదు**


దేశంలో పట్టణాల అభివృద్ధిపై గత ప్రభుత్వాలకు ఒక ప్రణాళిక ఉండేది కాదని, అందుకే ఆ పాత పని సంస్కృతిని తాను విడిచిపెట్టానని మోదీ తెలిపారు. మహారాష్ట్రలో రూ.11,200 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని ఆదివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వాల తాలూకు పని సంస్కృతి కొనసాగి ఉంటే పుణె మెట్రో ఫేజ్-1 వంటి ప్రాజెక్టులు అమలయ్యేవి కావన్నారు.

## చంద్రబాబు దీనికన్నా వేరే సాక్ష్యం కావాలా?.. లడ్డూ వివాదంపై వైఎస్ జగన్

నిజం చేసే ప్రయత్నం చేశారు. టీటీడీ ఈవో శ్యామలరావు ఆ ట్యాంకర్లను వాడలేదని , వెనక్కి పంపామని చెబితే, ఏకంగా ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న చంద్రబాబు.. ఆ నెయ్యి వాడారంటూ అసత్యపు ప్రచారానికి దిగారు. ఇదే విషయాన్ని వైఎస్ జగన్ 'ఎక్స్' వేదికగా వీడియోలు పోస్ట్ చేసి చంద్రబాబు అసత్యపు ప్రచారాన్ని మరోసారి ఎండగట్టే యత్నం చేశారు.

# జమిలిపై ముందుకే!

### పార్లమెంటులో 3 బిల్లులు పెట్టనున్న కేంద్రం
### వీటిలో రెండు రాజ్యాంగ సవరణ బిల్లులు
### మొదటి దాంతో లోక్‌సభ, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు.. రాష్ట్రాల ఆమోదం అక్కర్లే
### రెండో రాజ్యాంగ సవరణ స్థానిక ఎన్నికలపై..
### ఎస్ఈసీలతో సంప్రదించి ఒకే ఓటరు జాబితా
### దీనిని కనీసం సగం రాష్ట్రాలు ఆమోదించాలి



న్యూఢిల్లీ, సెప్టెంబరు 29: లోక్‌సభలో బీజేపీకి సొంతంగా మెజారిటీ లేకపోయినా.. 'ఒకే దేశం-ఒకే ఎన్నిక'పై మోదీ ప్రభుత్వం ఏ మాత్రం వెనక్కి తగ్గడంలేదు. జమిలి ఎన్నికలను సాకారం చేసేందుకు పార్లమెంటులో మూడు బిల్లులను ప్రవేశపెట్టాలని సంకల్పించింది. వీటిలో రెండు రాజ్యాంగ సవరణ బిల్లులు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సారథ్యంలోని అత్యున్నత స్థాయి కమిటీ చేసిన సిఫారసులను కేంద్ర మంత్రివర్గం ఇటీవల ఆమోదించిన సంగ తి తెలిసిందే. ప్రతిపాదిత మొదటి రాజ్యాంగ సవరణ బిల్లు ప్రకారం.. 'అపాయింటెండ్ డే (ప్రభుత్వం ప్రా రంభమయ్యే రోజు)'కు సంబంధించి 82ఏ అధికరణ లో కొత్తగా సబ్‌క్లాజ్ (1) చేరుస్తారు. లోక్‌సభ, అన్ని రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల అసెంబ్లీల పదవీకాలాన్ని ఒకేసారి ముగించేందుకు 82ఏలోనే సబ్‌క్లాజు (2) జోడిస్తారు. ఇక లోక్‌సభ పదవీకాలం, రద్దుకు సంబంధించి 83(2) అధికరణను సవరించి కొత్తగా సబ్‌క్లాజ్ (3), (4)లను చేరుస్తారు. రాష్ట్రాల అసెంబ్లీల రద్దు నిబంధనలూ ఇందులో ఉంటాయి. 327అధికరణను సవరించి 'సమాంతర ఎన్నికలు' అనే పదబం?ధాన్ని జోడిస్తారు. ఈ బిల్లుకు కనీసం సగం రాష్ట్రాలు ఆమోదించాల్సిన అవసరం లేదని కోవింద్ కమిటీ సిఫారసు చేసింది. దీనిని క్యాబినెట్ ఆమోదించింది. ఇక రెండో రాజ్యాంగ సవరణకు మా త్రం కనీసం సగం రాష్ట్రాల అంగీకారం తప్పనిసరి. ఎందుకంటే ఇది స్థానిక ఎన్నికలకు సంబంధించింది. పూర్తిగా రాష్ట్ర జాబితాలోని అంశం. లోక్‌సభ/అసెంబ్లీ ఎన్నికలతో పాటు సమాంతరంగా పంచాయతీరాజ్/పురపాలక, నగరపాలక సంస్థలకూ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ల(ఎసఈసీ)తో కేంద్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) సంప్రదింపులు జరి పి అన్ని ఎన్నికలకూ ఒకే ఓటర్ల జాబితా రూపొందించడానికి ఉద్దేశించిన బిల్లు ఇది. దీనిప్రకారం 324ఏ అధికరణను కొత్తగా చేరుస్తారు. రాజ్యాంగం ప్రకారం ఈసీ, ఎస్ఈసీ వేర్వేరు వ్యవస్థలు. ఈసీ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, లోక్‌సభ, రాజ్యసభ, అసెంబ్లీ, శాసనమండలి ఎన్నికలు నిర్వహిస్తుంది. ఎస్ఈసీ పంచాయతీలు, మునిసిపాలిటీల ఎన్నికల నిర్వహణ బాధ్య త చూస్తున్న సంగతి తెలిసిందే. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల నియమ నిబంధనలు కేంద్ర పాలిత ప్రాం తాలైన పుదుచ్చేరి, ఢిల్లీ, జమ్మూకశ్మీరు అసెంబ్లీలకు కూడా వర్తించేలా మూడు చట్టాలు.. ఢిల్లీ దేశరాజధాని ప్రాంత ప్రభుత్వ చట్టం (1991), కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వ చట్టం (1963), జమ్మూకశ్మీరు పునర్వ్యవస్థీకరణ (2019) చట్టాలను సవరించాలని మూడో బిల్లులో ప్రతిపాదించనున్నారు. వీటికి సంబంధించిన అధికరణల్లో 12 కొత్త సబ్‌క్లాజులను చేరుస్తారు. రెండు దశల్లో జమిలి ఎన్నికలను నిర్వహించాలని కోవింద్ కమిటీ సూచించింది. మొదటి దశలో లోక్‌సభ, అన్ని రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికలు జరపాలని పేర్కొంది. ఇవి జరిగిన వంద రోజుల్లోపు రెండో దశలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపాలని సిఫారసు చేసింది.



## వరద సహాయక చర్యలు భేష్!

### ఆర్మీ జనరల్ రాకేష్ మనోచాకు సీఎం కృతజ్ఞతలు

అమరావతి, అల్వాల్(హైదరాబాద్), సెప్టెంబరు 29 : ఇటీవల విజయవాడలో వరద సహాయక చర్యల్లో విశేష సేవలందించిన ఆర్మీ సిబ్బంది సేవలను ఏపీ సీఎం చంద్రబాబు ప్రశంసించారు. తెలంగాణ, ఆంధ్ర సబ్ ఏరియా(టాసా)జనరల్ ఆఫీసర్ కమాండింగ్ మేజర్ జనరల్ రాకేష్ మనోచా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఆది వారం కలిశారు. ఇటీవల విజయవాడ, కాకినాడలో ఇండియన్ ఆర్మీ కాలమ్‌లు విజ యవంతంగా నిర్వహించిన వరద సహాయక చర్యలపై వారు చర్చించారు. ఈ సంద ర్భంగా రాష్ట్రంలో మాజీ సైనికులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని మేజర్ జనరల్ రాకేష్ మనోచా కోరగా, చంద్రబాబు సానుకూలంగా స్పదించినట్లు రక్షణ శాఖ అధికారులు పేర్కొన్నారు. అనంతరం, ఏపీ స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ మేనే జింగ్ డైరెక్టర్‌తో ఆర్మీ అధికారులు సమావేశమయ్యారు. ఆ తర్వాత, రాకేష్ మనోచా గుంటూరులోని యూనిట్ రన్ క్యాంటీన్, ఆర్మీ రిక్రూట్రింగ్ కార్యాలయాన్ని సందర్శించారు.

## మహిళల ఆరోగ్య సంరక్షణే ధ్యేయం

ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న మహిళలకు సంఘీభావంగా నగరవాసులు పింక్ పవర్ రన్‌లో పెద్ద సంఖ్యలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మహిళల కోసం మరిన్ని ఆస్పత్రులను నిర్మించనున్నట్లు తెలిపారు. మహిళా సంక్షేమం, ఆరోగ్యానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిస్తుందని చెప్పారు. అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలమన్నారు. ఈ సందర్భంగా మేఘా కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్యమే సంపద అన్నారు. రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు ఈ రన్ నిర్వహించామని, భవిష్యత్‌లో ఈ తరహా కార్యక్రమాలు మరిన్ని చేపడతామని తెలిపారు. గచ్చిబౌలి స్టేడియం నుంచి 3, 5, 10 కిలోమీటర్ల విభాగాల్లో ఈ రన్ నిర్వహించారు. విద్యార్థులు, ప్రైవేట్ సంస్థల ఉద్యోగులు, ఔత్సాహికులు.. దాదాపు 12 వేల మంది ఈ పరుగులో పాల్గొన్నారు. రన్‌లో భాగంగా గిన్నిసబుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించేందుకు పక్షి ఆకారంలో అతి పెద్ద మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, శాట్ చైర్మన్ శివసేనా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్యలతో బస్సులు కొనిపిస్తాం..

ఇదే తరహాలో మరో 39 బస్సులను సంస్థ వాడకంలోకి తెస్తుందన్నారు. అలాగే, నిజామాబాద్‌కు 67, వరంగల్‌కు 86, సూర్యాపేటకు 52, నల్లగొండకు 65, హైదరాబాద్‌కు 74 ఈ తరహా బస్సులు అందుబాటులోకి వస్తాయన్నారు. కాలుష్యరహిత సమాజం కోసం హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల ఎలక్ట్రిక్ బస్సులు నడపాలన్న సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు దశలవారీగా 2400 బస్సులను కొనుగోలు చేసేందుకు సంస్థ కసరత్తు చేస్తున్నదని తెలిపారు. అలాగే, మహాలక్ష్మి పథకంతో పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను కొనుగోలు చేసేందుకు ఆర్టీసీ ప్రణాళికలు రూపొందిస్తున్నదని చెప్పారు. కొత్త బస్సులకు సరిపడా ఉద్యోగ ఖాళీలను త్వరలోనే భర్తీ చేస్తామని, ఇప్పటికే 3035 పోస్టుల నియామక ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. 2013 బకాయిలకు సంబంధించిన బాండ్ల డబ్బును కండక్టర్లు, డ్రైవర్లకు సంస్థ చెల్లించిందని, దసరాలోపు మిగతా ఉద్యోగుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో అక్రమంగా నిర్మించిన ఇళ్లను మాత్రమే తొలగిస్తున్నామని, నివాసితులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయిస్తున్నామని మంత్రి పొన్నం తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వం ఎవరినీ ఇబ్బంది పెట్టడం లేదని, ఎక్కడా బలవంతంగా ఇళ్లను కూల్చడం లేదని స్పష్టం చేశారు. కానీ, ప్రతిపక్షాలు కావాలనే సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నాయని విమర్శించారు. వీలైనంత త్వరలో రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తామని, ఇందులో పార్టీ సీనియర్లకు న్యాయం చేస్తామని అన్నారు. రాష్ట్రంలో కోర్టు తీర్పుకనుగుణంగా రిజర్వేషన్ల ప్రక్రియను చేపట్టేందుకు వేగవంతంగా కులగణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి పొన్నం చెప్పారు. కులగణన తర్వాత జనాభా ధామాషా ప్రకారం రిజర్వేషన్ల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేస్తామన్నారు. గీత కార్మికులకు చెల్లించాల్సిన ఎక్స్‌గ్రేషియా లాంటి బకాయిలను దసరాలోపు చెల్లించేందుకు ఆర్థిక శాఖను ఆదేశిస్తామని చెప్పారు.

## రేపు తిరుమలకు పవన్ కల్యాణ్

### 2న శ్రీవారిని దర్శించుకోనున్న డిప్యూటీ సీఎం
### లడ్డూ కౌంటర్, వెంగమాంబ కాంప్లెక్స్ పరిశీలన
### 3న దీక్ష విరమణ.. తిరుపతిలో వారాహి సభ



అమరావతి, సెప్టెంబరు 29 : శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వ్యవహారంపై ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. తిరుమల పర్యటనకు వెళ్లనున్నారు. అక్టోబరు 1, 2వ తేదీల్లో ఆయన తిరుమలలో పర్యటిస్తారు. మంగళవారం మధ్యాహ్నం గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో రేణిగుంట చేరుకుంటారు. అక్కడ నుంచి నేరుగా అలిపిరి వద్ద ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి పాదాల చెంతకు చేరుకుని.. అక్కడ పూజలు నిర్వహిస్తారు. అనంతరం మెట్ల మార్గంలో తిరుమల కొండ ఎక్కనున్నారు. రాత్రి 9 గంటలకు కొండపైకి చేరుకుని రాత్రికి అక్కడే బసచేస్తారు. బుధవారం ఉదయం 10 గంటల నుంచి 11 గంటల సమయంలో దీక్షా మాలతోనే స్వామివారిని దర్శించుకుంటారు. అనంతరం లడ్డూ ప్రసాద విక్రయ కేంద్రాన్ని తనిఖీ చేస్తారు. అక్కడి నుంచి వెంగమాంబ అన్నదాన సత్రానికి చేరుకుని భక్తులకు అందించే అన్న ప్రసాదాలను పరిశీలిస్తారు. అనంతరం టీటీడీ అధికారులతో సమావేశం నిర్వహిస్తారు. బుధవారం రాత్రి కూడా కొండపైనే బస చేస్తారు. ఆయన చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్ష గురువారానికి పూర్తవుతుంది. దీక్ష విరమణ అనంతరం గురువారం సాయంత్రం 4 గంటలకు కొండ కిందకు చేరుకుంటారు. తిరుపతి నగరంలో ఏర్పాటు చేసిన వారాహి సభలో పాల్గొంటారు. అనంతరం విజయవాడకు తిరుగు ప్రయాణమవుతారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# గన్నవరం లో ఘనంగా జరిగిన మతుకుమల్లి పోలేరమ్మ బోనాల పండుగ



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 29, పల్నాడు జిల్లా, మాచర్ల మండలం. మాచర్ల మండలం లోని గన్నవరం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ మతుకుమల్లి పోలేరమ్మ బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో ఈ పండుగను జరుపుకుంటారు. కానీ ఈ సంవత్సరం కాస్త ఆలస్యంగా జరుపుకోవడం జరిగింది. ఈ పండుగ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. గ్రామంలో ఉన్న పిల్లలు, పెద్దలు,మహిళలు అందరూ ఈ పండుగ లో పాల్గొన్నారు. గ్రామ పెద్దల సహకారంతో ప్రతి ఏటా ఈ బోనాల పండుగ నిర్వహించటం ఆనవాయితీగా వస్తుంది. బోనాల పండుగ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ బోనాల పండుగ కి గన్నవరం చుట్టు పక్కల గ్రామాల ప్రజలు కూడా వచ్చి పూజలు చేసి మొక్కలు తీర్చుకుంటారు. ఈ బోనాల పండుగ సందర్భంగా మతుకుమల్లి పోలేరమ్మ కి బోనాలు సమర్పించటం జరిగింది.



# వరదలతో విలవిల లాడిన ఏపీ కి రిలయన్స్ ఫౌండేషన్ 20 కోట్లు సాయం

జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 29, అమరావతి.


రాష్ట్రంలో ఇటీవల కురిసిన కుండపోత వర్షాలు, వరదలతో విలవిల్లాడిన ఆంధ్రప్రదేశ్‌కు రిలయన్స్ ఫౌండేషన్ సాయం చేసేందుకు ముందుకొచ్చింది. తన వంతుగా సీఎం సహాయ నిధికి రూ.20 కోట్ల సాయాన్ని అందజేసింది. ఈ మేరకు రిలయన్స్ సంస్థ ప్రతినిధులు పీఎంఎస్ ప్రసాద్, పీవీఎల్ మాధవరావు సీఎం చంద్రబాబును కలిసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ నీతా అంబానీకి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విపత్తు నుంచి వరద బాధితులను ఆదుకోవడంలో వారు అందించిన సహకారం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. రిలయన్స్ ప్రతినిధులు తనకు చెక్కు అందజేసిన ఫొటోను సీఎం తన 'ఎక్స్'లో షేర్ చేసుకున్నారు. మరోవైపు, తెలంగాణలో వరద బాధితుల సహాయార్థం తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధికి రిలయన్స్ ఫౌండేషన్ శుక్రవారం ఉదయం రూ.20 కోట్లు విరాళం అందజేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి చెక్కు అందజేశారు.

# ఏపీలో 'హ్యాండ్ ఫుట్ మౌత్' వ్యాధి కలకలం



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 29, ఆంధ్రప్రదేశ్. విజయవాడ, గుంటూరు, విశాఖతో పాటు పలు ప్రాంతాల్లో 'హ్యాండ్ ఫుట్ మౌత్' అనే వ్యాధి కలకలం రేపుతోంది. నెలల శిశువుల నుంచి ఆరేళ్ల వయసున్న చిన్నారులు ఈ వ్యాధితో ఎక్కువగా బాధపడుతున్నారు. కాక్సీకీ అనే వైరస్ ద్వారా వచ్చే ఈ వ్యాధి ప్రాణాంతకం కాదని డాక్టర్లు చెబుతున్నారు జ్వరం, తలనొప్పి, జలుబు, చేతులు, కాళ్లు, ముఖం, నోటిలో పుండ్లు, దద్దుర్లు, మంట వంటి లక్షణాలు ఉంటే డాక్టర్లను సంప్రదించాలని సూచిస్తున్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలో ఎంపికైన ఫుట్బాల్ ప్లేయర్ శ్రీ లక్ష్మీ యాదవ్ కి అభినందనలు గుంటూరు జిల్లా పెదకాకాని మండలం



జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 29 తాడి బోయిన శ్రీలక్ష్మి గుంటూరు జిల్లా పెద్దకాకాని మండలం ఉప్పలపాడు జడ్పీ హైస్కూల్లో చదువుతున్నది ఇప్పటికీ రెండుసార్లు జాతీయ స్థాయిలో ఫుట్బాల్ గేమ్స్ ఆడి రావడం జరిగింది ఫస్ట్ టైం బీహార్లు రెండోసారి అనంతపూర్లో ఆడటం జరిగింది ఇప్పుడు ప్రజెంట్ వినుకొండలో స్టేట్స్ స్థాయిలో ఫుట్బాల్ ఆడటానికి వెళ్ళింది జాతీయస్థాయిలో జరిగే నేషనల్ ఫుట్బాల్ గేమ్స్ కి సెలెక్ట్ అయివెళ్లి వస్తుంది శ్రీలక్ష్మి ఆటల్లోనూ స్కూలు క్లాసులోనూ ఫస్ట్ రావటం జరుగుతుంది శ్రీలక్ష్మి ఇలా మరెన్నో ఉన్నత శిఖరాలకు ఎక్కాలని గ్రామ ప్రజలు స్కూలు హెచ్ఎం నాగేశ్వరరావు వినయ్ కుమార్ టీచర్స్ విద్యార్థి విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు శ్రీలక్ష్మి యాదవుని ఆమె తల్లిదండ్రులు తాడి బోయిన తాతారావు యాదవ్ శాంతి అభినందించటం జరిగింది ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ సంబరాల్లో పాల్గొనడం జరిగింది లో జరిగిన వికసిత్ ప్రోగ్రాం సెలెక్ట్ అయి వెళ్లి రావటం జరిగింది భవిష్యత్తులో సివిల్స్ కు ప్రిపేర్ అయ్యి ఐఏఎస్ అవ్వాలని తన లక్ష్యంగా చేసుకొని గేమ్స్ కి ప్రాక్టీస్ అవుతూ గ్రామ ప్రజల మన్ననలను పొందుతూ సివిల్స్ కొట్టి పేద ప్రజలకు సహాయం చేయాలని తన లక్ష్యంగానే చెప్పటం జరిగింది భవిష్యత్తులో స్పాన్సర్స్ ఎవరైనా ఉంటే వారి ద్వారా గేమ్స్ లో మరింత శిక్షణ తీసుకోవటానికి సహాయ సహకారం అందించాలని కోరుతుంది



# ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ వాడుట, " వలన కలిగే ప్రయోజలు, గురించి వివరిస్తున్న పామిడి సీఐ

జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 29 ( పామిడి )

పామిడి పట్టణం లోని పామిడి పోలీస్ శాఖ అధికారులు, అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఉత్తర్వులు మేరకు ఆదివారం రోజు పామిడి మండలం, పరధి లోని కొండాపురం గ్రామంలో పోలీస్ శాఖ అధికారులు నాకాబంది నిర్వహించి, వాహనాలు తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్, అనుమానాస్పద వ్యక్తుల ఇంటి సోదాలు నిర్వహించడం జరిగింది. అలాగే గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి ట్రాఫిక్ నిబంధనలు మరియు హెల్మెట్ వాడటం, వలన కలిగే ఉపయోగలు గురించి,గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పామిడి సీఐ యుగంధర్, తన పోలీస్ సిబ్బంది తో వాహనాలు తనిఖీ గురించి గ్రామ ప్రజలకు అవగాహనా కల్పించారు.

# మానవసేవే మాధవసేవ మానవతా సెప్టెంబర్ మాసంతపు సమావేశంలో ఏ యస్ బాలసుబ్రమణ్యం

లక్కిరెడ్డిపల్లె రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 29 మండలంలోని స్థానిక నలంద విద్యానికేతన్ హై స్కూల్ లో మానవతా మాసాంతపు సమావేశం నిర్వహించారు ఈ సమావేశం లో చైర్మన్ ఏ యస్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అని తెలియజేసినారు. మానవ సేవ మనమందరం అభివృద్ధి పథంలో నడిపించాలంటే మీరు నేను అందరం కలిసి ముందుగా సభ్యత్వాలు విరివిగా చేయాలి, చేర్పించాలని తెలియజేశారు కేంద్ర కమిటీ సభ్యుడు వై ప్రసాద్ యాదవ్ గారు మాట్లాడుతూ గత నెలలో చేసిన సేవా కార్యక్రమములపై సమీక్ష మరియు తరువాత నెలలో చేయబోవు కార్యక్రమాలు, జమా ఖర్చుల వివరాలు కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు షఫీ నాయక్ గారు మాట్లాడుతూ ఒక మెడికల్ క్యాంపు, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థకు పర్మినెంట్ రూము ఏర్పాటు నిర్మాణం కొరకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఇప్పటివరకు 28 సార్లు రక్తదానం చేసి, ఎంతోమందికి ప్రాణపాయ స్థితి నుండి రక్షించినటువంటి మానవతావాది పక్కిరయ్యను మానవతా సభ్యులు, బాలసుబ్రమణ్యం, వై ప్రసాద్ యాదవ్ ఎస్ ఎం డి ఏపీ నాయక్ దుశ్యాలవతో సన్మానించి మీరే కాకుండా మీకు తెలిసినటువంటి వ్యక్తుల ద్వారా కూడా రక్తదానాలు చేయించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో చైర్మన్ బాల సుబ్రహ్మణ్యం కేంద్ర కమిటీ సభ్యుడు వై ప్రసాద్ యాదవ్ అధ్యక్షుడు షఫీ నాయక్ కార్యదర్శి ఆదిమూలం.రామచంద్ర కోశాధికారి పి.రవిశంకర్



సంయుక్త కార్యదర్శి. గంగిరెడ్డి ఈసీ ఎడ్యుకేషన్ – గోవిందు నాగరాజు, జిల్లా సభ్యులు ఆరె.శివయ్య, రామాంజనేయులు, డైరెక్టర్స్ వివి రమణారావు, రాముడు,శ్రీరాములు, బండపల్లి శ్రీనివాసులు, సాయి చరణ్, రక్తదాత పకీరయ్య, సభ్యులు ఆదిమూలం.రెడ్డి శేఖర్, రెడ్డయ్య, జయన్న,వేణు, శివ, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# గుర్తు తెలియని దుండగులు గడ్డి వామును కాచివేత

జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 29 ( పామిడి రూరల్ )

పామిడి మండలం పరధి లోని ఎదురూరు గ్రామం లో టీడీపీ నాయకుడు కొండేటి రామకృష్ణ సుమారుగా ఒక లక్ష యాభై వేలు రూపాయలు విలువ చేసే గడ్డివాము గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టడం జరిగింది. విషయం తెలుసుకున్న టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్రిమల ప్రభాకర్ చౌదరి మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన తనయుడు యువనాయకుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు స్థానిక నాయకుడు ఆర్ ఆర్ రమేష్ ఆదేశాల మేరకు ఎదురూరు గ్రామానికి వెళ్లి ఫైర్ ఇంజిన్ సిబ్బంది కి ఫోన్ చేసి మంటలు అదుపు చేసే ప్రయత్నం చేశారు. అనంతరం విషయం పామిడి సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ తెలియజేసి పోలీస్ సిబ్బందిని ఎదురూరు గ్రామానికి పిలిపించారు.ఈ కార్యక్రమం లో ఎదురూరు గ్రామ సీనియర్ టీడీపీ నాయకులు భాస్కర్ నాయుడు, నారాయణప్ప, ఓబుల్ నాయుడు,బి, నాయుడు, శేషయ్య, రామకృష్ణ, కురువ మల్లి, జయరాములు, సాంబ, మహేష్ మరియు గ్రామ ప్రజలు హాజరయ్యారు.


# రాముని అడుగుజాడల్లో లక్ష్మణుడు

**- నియోజకవర్గంలో సమస్య ఎక్కడున్నా వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి**



లక్కిరెడ్డిపల్లె రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 29 మండలంలోని బి. యర్రగుడి గ్రామం పూటకాలవాండ్ల పల్లె లో తాగునీటి సమస్యతో చాలా రోజుల నుండి ప్రజలు డబ్బులు ఇచ్చి మరి నీటిని కొనుక్కునే పరిస్థితి ఏర్పడింది గత ప్రభుత్వంలో తమ సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదు ఇప్పుడైనా మా గ్రామానికి నీటి సమస్య తీరదా అని ఎదురుచూస్తున్న ప్రజలకు కొందరి కార్యకర్తల ద్వారా సమస్య తెలుసుకున్న టువంటి మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి శనివారం తన సోదరుడైన రాష్ట్ర రవాణా శాఖ, యువజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి తో చర్చించి ఆ గ్రామానికి వెంటనే బోరు బండి పంపించి బోరు వేయమని చెప్పడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలియజేశారు .రాయచోటి నియోజకవర్గం లో తాగునీటి సమస్య పరిష్కార దిశగా అడుగులు వేస్తున్న రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు ఆయన సోదరులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి కి నియోజకవర్గ ప్రజల మన్ననలను పొందుతున్నారు





# మాచర్ల టౌన్ ఎస్ఐ సంధ్యారాణి ని మర్యాదపూర్వకంగా కలిసిన టౌన్ వార్డు ఇంచార్జ్ లు

జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 29, పల్నాడు జిల్లా, మాచర్ల.

మాచర్ల పట్టణంలోని పలు వార్డు ఇంచార్జ్ లైన దొడ్డా చందు , ఎస్కే జానీ , సిహెచ్.అడవి రాముడు , దేగల కమలాకర్ , భాగం హనుమంతు మరియు సాతులూరి కృష్ణ మాచర్ల టౌన్ ఎస్ ఐ సంధ్యారాణి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈసందర్భంగా వారు ఎస్ఐ ని శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే 25వ వార్డు ఇంచార్జ్ దొడ్డా చందు ఎస్ఐ సంధ్యారాణి తో షేక్ హ్యాండ్ తీసుకొన్నారు





# అంగరంగ వైభవంగా జరిగిన మతుకుమల్లి పోలేరమ్మ బోనాల పండుగ

జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 29, పల్నాడు జిల్లా, మాచర్ల రూరల్.

మతుమల్లి పోలేరమ్మ బోనాల పండుగ మాచర్ల మండలం లోని గన్నవరం గ్రామంలో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామంలోని మహిళలు నెత్తిన పోలేరమ్మ బోనాల తో ఊరేగింపు గా దేవాలయం సన్నిధికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేకపోతుల సీతారామిరెడ్డి, వేముల కృష్ణ , భవనం పార్ధసారధి , నరమాల చంద్రయ్య , కాటంరాజు పాల్గొన్నారు.



# మావిళ్ళ రూప శ్రీ పుట్టినరోజు సందర్భంగా భారీ కేక్ కటింగ్

రైల్వే కోడూర్ జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 29.ఆంధ్రప్రదేశ్, అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, ఓబులవారిపల్లి మండలం, ముక్కవారిపల్లె క్రాస్ రోడ్ నుండి 2.5 కిలోమీటర్ల దూరంలో అప్పారావు సర్కిల్ కాశీనగరం నందు వెలసి ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు మండలం, బొజ్జవారిపల్లి వాస్తవ్యులు 29-9-2024 తేదీన మావిళ్ళ గోపీనాథ్ మావిళ్ళ విజయలక్ష్మి దంపతుల ముద్దుల కూతురు మావిళ్ళ రూప శ్రీ పుట్టినరోజు సందర్భంగా భారీ కేక్ కట్ చేసి స్వీట్లు మరియు నూతన వస్త్రాలను జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమంలోని చిన్నారులకు, వృద్ధులకు, దివ్యాంగులకు, బాలబాలికలకు పంచిపెట్టారు. వారి మంచి సేవ గుణమును జీవనజ్యోతి ఆనంద నిలయం బృందం ప్రత్యేకంగా రూప శ్రీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే రూప శ్రీ నానమ్మ మావిళ్ళ చంద్రమ్మ తాత మావెళ్ళ సుబ్బరాయుడు రూప శ్రీ దీవెనలు అందించారు. ఇలాగే ఎలాంటి శుభకార్యాలైన ఏ ఇతర కార్యములైన జరిపించవలసిన వారు క్రింది ఫోన్ నెంబర్లను ఒక వారం ముందుగా సంప్రదించవలెను. 9703105755, 9030068619, 9014184279.



# స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణతో విద్యార్థుల్లో క్రమశిక్షణ ఐక్యత భావం పెంపొందుతాయి

జనసముద్రం న్యూస్ ప్రతినిధి గాలివీడు, సెప్టెంబర్ 29:-

స్కౌట్స్ తో క్రమశిక్షణ, ఐక్యత భావం పెంపొందుతాయి. స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణతో విద్యార్థుల్లో క్రమశిక్షణ ఐక్యత భావం పెంపొందుతాయని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు పేర్కొన్నారు. గాలివీడు మండలం నూలివీడు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు, తల్లిదండ్రులకు స్కౌట్స్ అండ్ గైడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్కౌట్స్ నందు చేరిన విద్యార్థులకు రెండు సంవత్సరాల శిక్షణ కార్యక్రమం క్యాంపులు ఉంటాయని తెలిపారు.



## టిడిపి ఎస్సీ నాయకులపై వైకాపా దాడిని ఖండించిన - చమర్తి.

రాజంపేట జసముద్రం న్యూస్ సెప్టెంబర్,29 టిడిపి నేత మందా శీను ను పరామర్శించిన – తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు గారు...బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచన రాజంపేట పట్టణ%శీ% పార్లమెంట్ క్యాంప్, కార్యాలయం.రాజంపేట నేడు రాజంపేట పట్టణం నందు పర్యటిస్తూ ముందుగా ప్రభుత్వ ఆసుపత్రి చికిత్స పొందుతున్న తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు మరియు వారి కుటుంబ సభ్యులను ఆసుపత్రి నందు పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను అడిగి తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు గారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న తగాదాలను,కుటుంబ సమస్యలను,భూ సమస్యలను ఆసరాగా చేసుకుని రాజకీయ దురుద్దేశంతో వైసిపి నాయకులు దాడులు ప్రోత్సహించడాని ఇకమీదట సహించబోమని ఆయన హెచ్చరించారు.తక్షణమే దాడి చేసిన వారిపై కేసులో నమోదు చేసి పూర్తిస్థాయిలో విచారణ చేసి బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,శేషారెడ్డి,టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్,8వ వార్డు అధ్యక్షులు పీరు సాహెబ్,సుధాకర్,శంకర్ స్వామి,శేఖర్ పాల్గొన్నారు.



## శ్రీ లివీర చౌడేశ్వరి దేవి దసరా శరన్నవరాత్రి మహోత్సవ ఆహ్వాన పత్రిక ఆహ్వానం

### - దసరా ఉత్సవాల సందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు ఆహ్వానం

రాజంపేట మండలం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్, 29 రాజంపేట పట్టణం/పార్లమెంట్ క్యాంప్,కార్యాలయం.రాజంపేట నేడు రాజంపేట పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయం నందు శ్రీ తొగట వీర క్షత్రియ సాంఘిక సేవా సంఘం అధ్యక్షులు,మాజీ జెడ్పిటిసి సభ్యులు ఉప్పు రామచంద్ర గారి ఆధ్వర్యంలో చౌడేశ్వరి దేవి దసరా శరన్నవరాత్రి మహోత్సవ ఆహ్వాన పత్రికను తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు గారికి అందజేసి వారిని ఉత్సవాలకు ఆహ్వానించారు ఈకార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు కొరకూటి లక్ష్మీ ప్రహ్లాద్,కమిటీ సభ్యులు గాలి సురేష్ తదితరులు పాల్గొన్నారు.లి



## ఉచిత మెగా వైద్య శిబిరం ఆదిత్య హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో

ఖానాపూర్ నియోజకవర్గం, సెప్టెంబర్ 29, (జన సముద్రం న్యూస్) ఖానాపూర్ నియోజకవర్గం లోని జన్నారం మండలం, చింతలపల్లి గ్రామంలో అధిత్య హాస్పిటల్ వారీ ఆధ్వర్యం లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించినారు. ఆదివారం హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మగ్గిడి తిరుపతి మాట్లాడుతూ చింతలపల్లే గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్న రోగులకు ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామంలోని వున్న మహిళలు సమస్యలు డాక్టర్ హెలమలత ఎం బి బి ఎస్ ప్రత్యేక స్త్రీ వైద్య నిపుణురాలు కి చూపించుకోన్నారు. ప్రజలు వైద్య సేవలను అందించినందుకు గ్రామ ప్రజలు హెలమలత ను అభినందించారు. మండలంలోని చింతలపల్లె యువకులు హాస్పిటల్ యాజమాన్యాన్ని డాక్టర్ సన్మంచారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఇన్చార్జి రాము, అజ్మత్ ఖాన్, వైద్య సిబ్బంది, గ్రామ యువకులు, నాగరాజు , వేణు, బాపు సురేష్, వెంకటేష్, మహేష్, నరేష్, గంగాధర్, సతన్న, గొట్ల సతాన్న, శ్రీనివాస్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## టీడీపీ కార్యకర్త చెల్లి వివాహానికి ఆర్థిక సహాయం చేసిన మండిపల్లి.

రాయచోటి టౌన్ జనసముద్రం న్యూస్ సెప్టెంబర్, 29 అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లోని గాలివీడు మండలం, గోరాంచెరువు గ్రామం, బీసీ కాలనీ కి చెందిన టీడీపీ కార్యకర్త "పంగా గణేష్" చెల్లెలు వివాహం ఉందని రాష్ట్ర మంత్రివర్యులు "మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి" సదరు కార్యకర్త వెళ్ళి సహాయం కోరగా వెంటనే స్పందించిన మంత్రి సోదరులు, టీడీపీ యువనేత డాక్టర్ శ్రీ "మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి" 30 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ మదన్ మోహన్ పాల్గొన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం, వారి సంతోషం కోసం ఎప్పుడైనా ఎలాంటి సహాయం చేయడానికి అయినా ముందుండే మండిపల్లి కుటుంబానికి ధన్యవాద ములు తెలుపుతున్న నియోజకవర్గం కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

### ప్రారంభోత్సవంలో ఆర్టీసీ ఎండీ వి.సి సజ్జనార్,ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం,డాక్టర్ సంజయ్



జనసముద్రం న్యూస్:(సెప్టెంబర్ 29) హుజురాబాద్. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఆదివారం ఆర్టీసీ ఎండీ వి.సి సజ్జనార్,ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ మేడిపల్లి సత్యం,డాక్టర్ సంజయ్ లతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ఎలక్ట్రానిక్ బస్సులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాష్ట్ర వ్యాప్తంగా 500 ఎలక్ట్రిక్ బస్ లని మొదటి విడతగా ప్రారంభిస్తున్నాం,జేబీఎం సంస్థతో ఆర్టీసీ ఒప్పందం చేసుకుంది ,హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ ఎలక్ట్రిక్ బస్ లను ఏర్పాటు చేస్తాం,హైదరాబాద్ రింగ్ రోడ్డు లోపల ఒక్క డిజిల్ బస్ కూడా ఉండకుండా ప్రణాళికలు చేస్తున్నాం,హైదరాబాద్ లో అన్ని ఎలక్ట్రిక్ బస్ లు నడిపేలా చూస్తాం,విప్లవాత్మక మార్పులు చేస్తూ ఆర్టీసీ ని మెరుగు పరుస్తాం,రాష్ట్ర మహా లక్ష్మి పథకం ప్రారంభించిన నాటి నుండి 3200కోట్ల విలువైన ఉచిత ప్రయాణం మహిళలు చేశారు.ఆర్టీసీ బస్ లకి ఇప్పుడు డిమాండ్ పెరిగింది.ఆర్టీసీ ప్రభుత్వం కలిపి త్వరలోనే బస్ ల కొనుగోలు చేస్తాం.ఆర్టీసీ లో ఉద్యోగులు,కార్మికులకు పిఆర్సి,కారుణ్య నియామకాలు కూడా అమలు చేస్తాం అన్నారు.సజ్జనార్ ఆర్టీసి ఎండీ మాట్లాడుతూ. .చారిత్రాత్మక ప్రాంతం కరీంనగర్ జిల్లా లో పర్యావరణ హితమైన బస్ లని ప్రారంభించడం ఆనందంగా ఉంది.డిసెంబర్ 9 న మహాలక్ష్మి పథకం ప్రారంభం అయింది.ఈరోజు తో మహాలక్ష్మి పథకం మూడు వందల రోజులకి చేరింది.ఇప్పటి వరకు 90 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారు.కరీంనగర్ లానే తెలంగాణ వ్యాప్తంగా ఎలక్ట్రిక్ బస్ లని ప్రారంభిస్తాం అన్నారు..

# మార్క్సిజమే ప్రపంచ మానవాళికి మార్గదర్శకం

### మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి



దామరచర్ల మండలం.సెప్టెంబర్ 29.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల పరిధిలోని గాంధీనగర్ లో సిపిఎం పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఏడవ మహాసభలను నిర్వహించారు,ఇట్టి సభకి ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి మార్క్సిజం మాత్రమే మార్గదర్శకంగా ఉంటుందన్నారు,ప్రపంచం అంతా కూడా కమ్యూనిస్టు పార్టీ వైపు ప్రజలు కదులుతూన్నరన్నారు,యావత్ ప్రపంచంలో కొన్ని దేశాలు ఆర్థిక సంక్షోభం ఏర్పడి ప్రజలు తిరగుబడుతుంటే ఆ దేశ అధ్యక్షులు పారిపోయే పరిస్థితి నెలకొన్నదని ఈ సంక్షోభ సమయంలో మార్క్సిజం ఎర్రజెండా సిద్ధాంతాలే తప్ప ప్రజలను ఎవరు కాపాడలేదని తెలుసుకొని ప్రజలు చైతన్యవంతులై తిరుగుబాటుకు సిద్ధమవుతున్నారు,అమెరికాలోని చీలి, బులీలియో,మెక్సికో,నికరగావా, వెనుజుల దేశాల్లో కూడా వామపక్ష ప్రభుత్వాలు ఏర్పాటయ్యాయని అదే విధంగా కొన్ని రోజుల క్రితం శ్రీలంక దేశంలో కూడా మార్క్ లిస్ట్ నేత అనురకుమారా దిసనాయకే ఆధ్వర్యంలో ఆ దేశ అధ్యక్షునిగా కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు అయిందని ఆదేవిధంగా మన దేశంలో ప్రస్తుతం మోడీ ప్రభుత్వం 150 లక్షల కోట్ల అప్పుచేసి ప్రజలపై పన్నుల రూపంలో పెను భారం వేసి దేశం ఆర్థిక సంక్షోభం వైపు నడిపిస్తున్నారని అన్నారు,ఈ ప్రభుత్వం ఈ విధంగానే పాలన కొనసాగిస్తే రానున్న కాలంలో భారతదేశ ప్రజలందరి ఈ దేశానికి మహెూత్తర మైన సిద్ధాంతం గల మార్క్సిజం మాత్రమే భారత మానవాళికి మార్గదర్శకం అవుతుందని అన్నారు.ఇట్టి పార్టీ శాఖ మహాసభలో గాంధీనగర్ సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శిగా బి ప్రసాద్,సహాయ కార్యదర్శిగా ఈదయ్యా ను శాఖ మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మాలోత్ వినోద్,సీనియర్ నాయకులు పాపా నాయక్,కోటిరెడ్డి,భైరం దయానంద్,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినిలకు న్యూట్రిషన్ కిడ్స్ అందజేసిన షేపార్డ్, బేరా సొసైటీ ప్రతినిధులు



మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 29 మానుకోట జిల్లా గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామ పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నందు లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షెఫర్డ్ శ్రీ సత్య అలయన్స్ కంటి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నందు న్యూట్రిషన్ కిడ్స్, బిస్కెట్లు, పోషక పానీయాలు గల పదార్థాలు పాఠశాల విద్యార్థిలకు అందజేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్ సొసైటీ చైర్మన్ రోయ్యూరు సురేష్, బేరా సొసైటీ చైర్మన్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్ సొసైటీ సెక్రటరీ ధరావత్ రెడ్డి నాయక్ విద్యార్థినులకు న్యూట్రిషన్ కిడ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రొయ్యూరు సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు, గ్రామాలలో పేదవారికి, ఇటీవల కాలంలో సంభవించిన వరద బాధితులకు సహాయర్థం లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్, బేరా సొసైటీ ఆధ్వర్యంలో మా వంతుగా సహాయం చేయడానికి ముందుకు వచ్చాము. మానుకోట జిల్లాలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు సమాజంలోని వెనుకబడిన మరియు వెనుకబడిన వర్గాల బాలికలకు అందుబాటులోకి మరియు నాణ్యమైన విద్యను అందించడానికి విద్యాపరంగా వెనుకబడిన బ్లాకులలో ఏర్పాటు చేయబడిన బాలికల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. కావున బాలికలు ఈ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ను సద్వినియోగం చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షేపార్డ్ రొయ్యలు సురేష్, సెక్రటరీ ధారావత్ రెడ్డి నాయక్, బేరా సొసైటీ ప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# కరకట్ట సాధకులు 'ధనం'

### - సేవలతో ఆదర్శంగా నిలుస్తున్న తుమ్మలపల్లి





జన సముద్రం న్యూస్, సెప్టెంబర్ 29 (భద్రాచలం): భద్రాచలం పట్టణానికి చెందిన శ్రీరామదాస్ సామిల్ నిర్వహకులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ ప్రాంత ప్రజలకు ఎంతో సుపరిచితమైన వ్యక్తి తుమ్మలపల్లి ధనేశ్వరరావు.ముఖ్యంగా సుభాష్ నగర్ కాలనీవాసులకు ఎంతో సుపరిచితం అని చెప్పవచ్చు. అందరూ 'ధనం' గారు అంటూఆప్యాయంగా పిలుచుకుంటారు. ఓ పక్క సామిల్ నిర్వహణతో పాటు రాజకీయాల్లోనూ రాణిస్తున్నారు. మరోపక్కతనవంతుగా సేవా కార్యక్రమాలను సైతం నిర్వహిస్తుంటారు. సుభాష్నగర్ కాలనీ నీట మునగకుండా కరకట్టసాధించడంలో కీలక పాత్ర పోషించిన 'తుమ్మలపల్లి ధనేశ్వరరావు(ధనం) గురించి 'జన సముద్రం న్యూస్' ప్రత్యేక కథనం... భద్రాచలం పట్టణంలోనిసుభాష్నగర్ కాలనీ ప్రతిసారి గోదావరి వరదల సమయంలో ముంపునకు గురవుతుండేది. ముఖ్యంగా 2022 సం?లో వచ్చిన గోదావరి వరదలకు కాలనీమొత్తం నీటి మునిగింది. వరదలతోఎంతో మంది ఆర్థికంగా నష్టపోయారు. ముంపు నిర్వాసితుల బాధలను స్వయంగా చూసి చలించిన తుమ్మలపల్లిధనేశ్వరరావు తనవంతుగా కాలనీవాసులు మరోసారి ముంపు బారిన పడకుండా చేయాలనే ఉద్దేశంతో కాలనీవాసుల్లో చైతన్యం తీసుకువచ్చి సుమారు 5వేల మందితో ప్రధాన వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరంప్రజా ప్రతినిధులకు, అధికారులు వినతి పత్రాలు అందజేశారు. కాగా 2022 సం? వరదల సమయంలో భద్రాచలానికి. వచ్చిన నాటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పట్టణంలోని ముంపునకు గురైన కాలనీ వాసులందరికీమరోచోట ఇండ్లు నిర్మించి ఇస్తామని ముంపునకు గురైన కాలనీ వాసులంతా ఇండ్లు ఖాళీ చేసి వెళ్ళాని, ఇందుకు సంబంధించిన డిక్లరేషన్పై ఆయా కాలనీల వాసులు సంతకాలు చేయాలంటూ ఉన్నతాధికారులను సైతం కాలనీలకు పంపించగా, తుమ్మలపల్లి ధనేశ్వరరావు సుభాష్ నగర్ కాలనీ వాసులెవ్వరూ ఆయా డిక్లరేషన్లపై సంతకాలుచేయవద్దని ముంపు వాసుల్లో చైతన్యం తీసుకువచ్చారు. ఎవరూ సంతకాలు చేయకుండా అవగాహన కల్పించారు.దీంతో ప్రభుత్వం దిగి వచ్చిన గత అసెంబ్లీ ఎన్నికల ముందు కరకట్ట నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది.అనంతరం ఏర్పడిన పరిణామాల తరువాత ప్రస్తుత ఉమ్మడి జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సైతం కరకట్ట నిర్మాణ పనులను ప్రారంభించాలని కోరుతూ ధనేశ్వరరావు ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రాలు సైతంఅందజేయడం జరిగింది. ధనేశ్వరరావు పోరాటాల ఫలితంగా సుభాష్ నగర్ కాలనీకి కొంత మేర ఉన్న కరకట్టను కూనవరం రోడ్ చివరి వరకు పొడిగించేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు చేపట్టారు. కొంత మేరకరకట్టను నిర్మించారు. ఇంకా పకడ్బందీగా కరకట్టను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు సహకారంతో కరకట్ట నిర్మాణానికి తుమ్మలపల్లి ధనేశ్వరరావు కృషి చేశారని చెప్పవచ్చు. ఈ ఏడాది గోదావరి రెండు, మూడు సార్లు సుమారు 50 అడుగులు దాటినా సుభాష్నగర్ కాలనీలోకి చుక్క నీరు రాలేదు. గోదావరి భయం లేకుండా నేడు కాలనీ వాసులు ప్రశాంతంగా గుండెల మీద చెయ్యి వేసుకుని నిద్రపోతున్నారంటే ఇదంతా కేవలం తుమ్మలపల్లి ధనేశ్వరరావు(ధనం) కృషితోనే అని పలువురు కాలనీ వాసులు అభిప్రాయ పడుతున్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న తుమ్మలపల్లి ధనేశ్వరరావు ముమ్ముందు భద్రాద్రి ప్రాంత ప్రజలకు మరిన్ని సేవలందించాలనిపలువురు ఆకాంక్షిస్తున్నారు.

# కరీంనగర్ పాల డైరీ ఎండి పందిళ్ళ శంకర్ రెడ్డి సతీమణి అనారోగ్యంతో మృతి

### నివాళులర్పించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు

జనసముద్రం న్యూస్:(సెప్టెంబర్ 29) హుజురాబాద్.హుజురాబాద్ పట్టణంలోని కరీంనగర్ పాల డైరీ ఎండి పందిళ్ళ శంకర్ రెడ్డి సతీమణి పందిళ్ళ దేవేంద్ర అనారోగ్యంతో పరమపాదించారు. హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్ నివాసంలో అమే పార్థివ దేహాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని,సంతాపాన్ని తెలిపారు.ఆయన వెంట బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు,జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్,ఉపాధ్యక్షులు యాంసాని శశిధర్,యాళ్ల సంజీవరెడ్డి,ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు బొరగాల సారయ్య పాల్గొన్నారు.



# స్థానిక సమస్యలు పరిష్కరించని ఎమ్మెల్యే

జనసముద్రం దినపత్రిక ప్రతినిధి, సెప్టెంబర్ 29,

స్థానిక సమస్యలు పరిష్కరించడంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ పూర్తిగా విఫలమయ్యారని బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. తాండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో ప్రజలంతా అనారోగ్య బారిన పడి విష జ్వరాలతో ఇబ్బందులు పడతా ఉంటే ఎమ్మెల్యే గడ్డం వినోద్ హైదరాబాద్ లో ఉంటూ సమస్యలను గాలికి వదిలేసాడని అన్నారు. పారిశుద్ధ్య నిర్వాహణ సరిగా లేకపోవడం గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడం డ్రైనేజీలు క్లీన్ చేయకపోవడం వలన ప్రజలంతా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మండలంలో కో ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడంలో గత ఎమ్మెల్యే మాదిరిగానే ఈ ఎమ్మెల్యే విఫలం అయ్యాడని అన్నారు.రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.తాండూర్ మండలంలోని ఐబి సెంటర్ లో కూరగాయల సంత వద్ద మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సభ్యత నమోదు పై మండల సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు విజయవంతంగా కొనసాగుతుందని మండలంలో సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు దూడపాక భరత్ కుమార్,సభ్యత్వ నమోదు కన్వీనర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనగందుల కృష్ణమూర్తి,సభ్యత్వ నమోదు జిల్లా కోకన్వీనర్ జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు,ఓబిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నౌనూరి సుధీర్ గౌడ్,ఎస్సీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పాగిడి చిరంజీవి,సీనియర్ నాయకులు చిలువేరు శేషగిరి,తుకారాం,రామగౌని మహీధర్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్,మండల ఉపాధ్యక్షులు సిద్ధం మల్లేష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏముర్ల ప్రదీప్,మండల అధ్యక్షులు మామిడి విగ్నేష్, బిజెపి నాయకులు మద్దెర్ల శ్రీనివాస్,దుర్గ చరణ్, తుపాకుల చంద్రయ్య ఆవుల చందు, నాగభూషణం, పుప్పాల మహేష్, సతీష్ ,శ్రావణ్, తిరుమలేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.





## బొజ్జ విజయభారతి కి ఘన నివాళులు

జనసముద్రం న్యూస్ హుజురాబాద్

హుజురాబాద్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం రోజు బొజ్జ విజయభారతి కి నివాళు లర్పించింది. డా బి ఆర్ అంబేడ్కర్ జీవిత చరిత్రను రచించిన గొప్ప రచయిత్రి. మహాకవి బోయి భీమన్న పుత్రిక, ప్రముఖ అంబేడ్కర్ వాది బొజ్జా తారకం సతీమణి, తెలుగు అకాడమీని పునఃప్రతిష్ఠ చేసిన విధుషీమని, మహాత్మా ఫులే జీవిత చరిత్రను తెలుగు వారికి అందించిన సంస్కర్త పురణాల గుట్టువిప్పి షడ్ చక్రవర్తులు ఆర్యరాజ్య విస్తరణకు పాల్పడ్డారని తెలుగు ప్రజలకు వివరించిన పరిశోధకురాలు, కారంచేడు ఉద్యమం యూజిలో నాకు రక్షణ కల్పించిన వీర వనిత,ఆత్మీయురాలు,గొప్ప వ్యక్తిని కోల్పోయింది.ఆమె నిష్క్రమణ దేశానికి పెద్ద లోటు అని ప్రజాసంఘాలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ ,కౌన్సిలర్ ముక్క రమేష్ ,ప్రజా సంఘాల నాయకులు పాక సతీష్ ,మోరె సతీష్ ,రామ్ సారయ్య, తునికి సమ్మయ్య, మాడుగుల ఓదేలు, చీకట్లో సమ్మయ్య తాళ్లపల్లి అమరేందర్, మొలుగూరి కొమురయ్య ,ఆడెపు శ్రీనివాస్, పుల్లూరి కృష్ణమూర్తి ,పసుల స్వామి తదితరులు పాల్గొన్నారు

## అరుణోదయ జిల్లా అధ్యక్షులు లునవత్ తారచంద్ ,ప్రధాన కార్యదర్శి చారి హరీష్ ఎన్నిక.

### అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 29 మహబూబాబాద్ జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశం మహబూబాబాద్ లో ఆదివారం జరిగింది. జిల్లా అధ్యక్షులు లునవత్ తార చంద్ అధ్యక్షతన జరిగిన జనరల్ కౌన్సిల్ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ పి.వేణు ప్రధాన వ్యక్తగా హాజర్కె మాట్లాడుతూ పాట ప్రజలకోసం నిలువాలి కానీ పాట ప్రభుత్వలకు ఊడిగం చేసే విధంగా ఉందని ఇప్పటికైనా ప్రజా కళలు, ప్రజా సాంస్కృతీ కై ఉద్యమించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో అరుణోదయ సంస్కృతిక సమాఖ్య మహబూబాబాద్ జిల్లా నూతన కమిటీ లో మాదారపు నాగరాజు, బట్టు నాగేశ్వరరావు, నేతకాని రాకేష్, జామ్లా,కృష్ణ, నూకల మహేష్ లను ఎన్నిక చేయడం జరిగింది తీర్మాణాలు. 1)ప్రజా కళాకారులపై ప్రభుత్వ నిర్బంధం, అక్రమ కేసులను ఎత్తివేయాలి. 2)ప్రజా ఉద్యమ ఉద్యమకారు లపై అక్రమ కేసులను మానుకో వాలి. 3)సినిమారంగంలో మహిళలు, ఆదివాసి,మైనారిటీ దళితుల ఎడల అభ్యంతరకరమైన చిత్రీకర ణలను సెన్సార్ చేయాలి. 4)సినిమాల్లో అర్ధనగ్న అంగాంగ ప్రదర్శనలను నిలిపి వేయాలి. 5)ఆదివాసులు తమ మనుగడకై సాగిస్తున్న పోరాటానికి మద్దతు తెలియ జేయడం జరిగింది.



6)స్త్రీలపై లైంగిక దాడులను అరికట్టాలని,సెక్స్ సాహిత్యం, అసభ్యకర దృశ్యాలను బ్యాన్ చేయాలని డిమాండ్ చేస్తూ. 7)ప్రజల సంస్కృతి,కళలను పరిరక్షించాలి.సామ్రాజ్యవాద విష సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడు దా%శీ. చారి హరీష్ ప్రధాన కార్యదర్శిఅరుణోదయ సాంస్కృతిక సమాఖ్య.



## గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలి - సిడిపిఓ సుగుణ



జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి హుజురాబాద్ : గర్భిణీ స్త్రీలు పోషకాహారంను తీసుకోవాలని దానివల్ల వారికి ఎంతో మేలు జరుగుతుందని ఐసిడిఎస్ సిడిపిఓ సుగుణ అన్నారు. శనివారం హుజురాబాద్ మండలం కందుగుల గ్రామంలో ఐసిడిఎస్ సిడిపిఓ– సూపర్వైజర్ల ఆధ్వర్యంలో సామూ హిక సీమం తాలు, చిన్నారులకు అన్నప్రాసన, సామూహిక అక్షరాభ్యాసం కార్యక్ర మంలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ జి సుగుణ మాట్లాడుతూ%ౌ% పోషణ అభియాన్ కార్యక్రమం కింద గర్భిణీ స్త్రీలకు పోషకాహారం పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అంగన్వాడి సూపర్వైజర్ రాజశ్రీ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు సరైన మోతాదులో ఆహారం తీసుకోవడం వల్ల వారికి పుట్టబోయే పిల్లలకు సరైన పోషకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజశ్రీ, అంగన్వాడీ టీచర్స్ రజిత, పద్మ, స్వరూప, మాజీ ఎంపిటిసి, వార్డు సభ్యులు, తల్లులు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరికీ అండగా ఉంటా అధైర్య పడకండి న్యాయం జరిగేలా కృషి చేస్తా ఎమ్మెల్యే మురళి నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 29 మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని బాబు నాయక్ తండా ఆవరణలో ఉన్నటువంటి రైతుల భూములను అన్యాయంగా ప్రభుత్వం జాప్తు చేస్తుందని తండా వాసుల ఆవేదన చెందుతున్నారు అని వారికీ నాయ్యం జరిగేలాగా చూడాలని ఎమ్మెల్యే స్పందిస్తూ రైతులతో కలిసి ఆ యొక్క భూమిని పర్యవేక్షించారు అనంతరం జిల్లా ని కలెక్టర్ అద్వైత్ సింగ్ తో ఫోన్లో మాట్లాడుతూ రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని రైతులకు వెంటనే న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ అనంతరం జిల్లా ఎస్పీ రామ్నాథ్ కేకన్ ని కలిసి ఆ యొక్క రైతుల భూమి గురించి వివరించారు వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని రైతుల పట్ల పోలీసు వారు ఎవరు గాని రైతులతో గొడవలకు దిగివద్దని సూచించారు అలాగే తక్షణమే బాబు నాయక్ తండ రైతుల భూమి విషయంలో వారికీ న్యాయం జరిగేలా చొరవ చూపాలన్నారు రైతులకు ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఎవ్వరు ఎలాంటి క్షణికావేశాలకు పోకుండా న్యాయపరంగా కొట్లాడాలని అదేవిధంగా సంబంధిత కలెక్టర్ కి ఎస్పీ కి వారి యొక్క సమస్యను వివరించానని మీ అందరికీ న్యాయం జరిగేలా చేకూరుస్తానని భరోసా ఇచ్చారు.



## ఘణంగా కాసుల రఘునందన్ గౌడ్ జన్మదిన వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన పింగల్ అన్న సేవాదల్ గౌరవ అద్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్ జన్మదినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి శాలువాతో సన్మానించి,కేకు కట్ చేపించి శుభాకాంక్షలు తెలియజే సారు.ఈ కార్యక్రమంలో జయ్ చందర్ రెడ్డి,నారగోని మహెష్ గౌడ్,పిట్టల శ్రీనివాస్,కుశంగుల గణేష్,పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షులు ఎండీ.మోయిన్,కట్ట ప్రభాకర్, తుమ్మల నరసింహ రెడ్డి బీజేవైఎం మాజి జిల్లా ఉపాధ్యక్షులు పొట్ట నవీన్,కాసుల అజయ్ కుమార్,వెంకటేశ్ ,తంగళ్లపల్లి రవి,ఓవల్దస్ మహెష్,వెముల శ్రీకాంత్,కాసుల సాయి కుమార్, కాసుల రఘు,ప్రశాంత్ రెడ్డి,మున్న తదితరులు పాల్గొన్నారు.





## మిషన్ భగీరథ మెయిన్ వాల్ చుట్టూ పెరిగిన గడ్డి

### – పాములు తిరుగుతున్న తొలగించని సిబ్బంది పట్టించుకోని అధికారులు...?

జనసముద్రం న్యూస్ : సెప్టెంబర్ 29 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )

పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం ప్రధాన గేటు పక్కన ఏర్పాటు చేసిన బస్ షెల్టర్ వెనకాల కలెక్టరేట్ కార్యాలయంలోకి మిషన్ భగీరథ నీరు వెళ్లే మెయిన్ వాల్ ఆన్ ఆఫ్ చేసే ప్రదేశం ఉంది. ఇక్కడ ఉదయం మెయిన్ వాల్ ఆన్ చేయడం ద్వారా మిషన్ భగీరథ నీరు అండర్ గ్రౌండ్ ద్వారా స్లంపులోకి వెళ్తాయి. స్లంపుల నుండి క్యాంపుకు , కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్తాయి. మళ్లీ సాయంత్రం మెయిన్ వాల్ దగ్గరికి వెళ్లి ఆఫ్ చేయడం జరుగుతుంది. కానీ ఈ మిషన్ భగీరథ మెయిన్ వాల్ చుట్టూ విపరీతంగా పెరిగిన గడ్డి , చిత్తడి కారణంగా వర్షాకాలం కూడా కావడంతో ఆన్ ఆఫ్ చేసే సిబ్బందికి ఇబ్బందిగా మారింది. అంతేకాకుండా ఈ మిషన్ భగీరథ మెయిన్ వాల్ చుట్టూ ఉన్న గడ్డి , చిత్తడి పరిసరాల్లో పాములు తిరుగుతున్నాయని అక్కడ ముందు బస్ షెల్టర్ లో బస్ కోసం వేచి చూసిన ప్రజలు పలు సందర్భాల్లో పాములు తిరగడం చూశారట ! ఇటు ఆన్ ఆఫ్ చేసే సిబ్బందికి అటు బస్ షెల్టర్ లో బస్ కోసం వేచి చూసే ప్రజలకు ఆ విపరీతంగా పెరిగిన గడ్డిలో సంచరించే పాముల నుండి ప్రమాదం ఉందని పూర్తి స్థాయిలో గడ్డిని తొలగించాలని ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టరేట్ కు వచ్చే జనాలు మాట్లాడుకుంటున్నారు.



## ఎడ్ల వెంకన్న గారి పార్థివ దేహాన్ని చూసి కంటతడి పెట్టుకున్న ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్

జన సముద్రం (డోర్నకల్ డివిజన్) కురవి మండలం నల్లెల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల వెంకన్న స్వర్గస్తులయ్యారు వారి నివాసం వద్దకు వెళ్లి పూలమాలలు వేసే నివాళులర్పించి ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియపరచి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అన్ని వేరే వారికి అండగా ఉంటా అని భరోసా ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్,కురవి మండల అధ్యక్షులు అంబటి వీరభద్రమ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి రజనీకాంత్ కురవి మండల ప్రధాన కార్యదర్శి ఆమెరా మోహన్ రావు మండలం యూత్ నాయకులు కొర్ని అనిల్ ఉన్నారు.

## అక్టోబర్ 1న మహిళలకు ముగ్గుల పోటీలు, చిన్నారులకు ఆటల పోటీలు :- జన్నారం



జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 29

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించనున్నట్లు మంచిర్యాల జిల్లా మహిళ ఐద్వా అధ్యక్షురాలు పోతు విజయ శంకర్ తెలిపారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకొని అక్టోబర్ 1న జన్నారంలోని అక్క పెల్లి కూడా పాఠశాలలో మహిళలకు ముగ్గుల పోటీలు, చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహిస్తామ న్నారు. అందులో గెలుపొందిన వారికి బహు మ తులు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.



## న్యాయ విజ్ఞాన సదస్సు

జన సముద్రం న్యూస్ జైపూర్: జైపూర్ గురుకుల బాలుర పాఠశాలలో చెన్నూర్ మండల కోర్టు వారి ఆధ్వర్యంలో మండల న్యాయ అధికారిక సేవా సంస్థ తరఫున విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జూనియర్ సివిల్ జడ్జి శ్రీ పి రవి హాజరయ్యారు అదేవిధంగా విశిష్ట అతిథులుగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమేష్ చందర్ గిల్డా, సీనియర్ అడ్వకేట్స్ కమల మనోహర్ గారు ఎం కార్తీక్ బండారి శ్రీనివాస్ మరియు జైపూర్ ఎస్సై శ్రీధర్ గారు పాల్గొన్నారు. కార్య క్రమ నిర్వహణ అధికారిగా పాఠశాల ప్రిన్సిపల్ కోలా నాగేశ్వరరావు గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి వచ్చినటువంటి అడ్వకేట్స్ అందరూ చట్టాల మీద అవగాహన కల్పించే ఉద్దేశంతో వివిధ రకాల చట్టాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి అయినటువంటి జూనియర్ సివిల్ జడ్జ్ పార్వతపు రవి మనిషి పుట్టినప్పటినుంచి చనిపోయే వరకు చట్ట పరిధిలోనే ఉంటామని, చట్ట పరిధిలోనే నడుచుకోవాలని , ముఖ్యంగా విద్యార్థులందరూ ఈ సైబర్ క్రైమ్ మీద అవగాహన కలిగి ఉండాలన్నారు



## హైడ్రా కూల్చివేతలపై డిప్యూటీ సీఎం భట్టి కీలక వ్యాఖ్యలు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర సెప్టెంబర్ 29,

వెబ్‌డెస్క్: తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ఎవరి నోట విన్న హైడ్రా పేరు వినిపిస్తోంది. హైదరాబాద్ మహానగర వ్యాప్తంగా చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలను రక్షించేందుకు ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ఈ హైడ్రా ని ఏర్పాటు చేసింది. పూర్తి అధికారాలు హైడ్రాకు ఇవ్వడం తో అక్రమ కట్టడాలపై హైడ్ర ఉక్కుపాదం మోపుతుంది. అయితే రాను రాను హైడ్రా దారితప్పుతుందని, అక్రమాల పేరుతో పేద, మధ్య తరగతి వారి ఇండ్లు కూల్చివేసి వారిని రోడ్డున పడేస్తుందని, సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఈ వ్యవహారంపై తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందిస్తూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా కూల్చివేతలపై.. పేదలను ముందు పెట్టి బిల్డర్స్ ఇష్యూ చేస్తున్నారని.. ఇప్పటి వరకు యఫ్ టీ యల్ లో కట్టుకున్న ఇండ్లను మాత్రమే కూల్చేస్తున్నామని.. బఫర్ జోన్‌లో ఉన్నవాటిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని.. భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు.



## వస్త్రదానం అభినందనీయం

## - వెల్ఫేర్ ఆఫీసర్ ఈలప్రోలు శ్రీనివాసరావు



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర సెప్టెంబర్ 29,

మానవా సేవే భగవంతుని సేవగా భావించి మధిర పట్టణంలో స్థానిక అజాద్ రోడ్డులో ప్రముఖ సంఘ సేవకుడు (మధిర ఆశ మిత్ర )లంకా కొండయ్య నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ ఉచిత పాతబట్టలకేంద్రంనకు ఆదివారం ఉదయం పలువురు మధిర ప్రాంత నివాసులు తమ ఇంటిలో ఉన్న అదనపు దుస్తులు కొండయ్య గృహ%శీ% వద్ద అందజేసీనారు. వీరిలో ప్రముఖ ఆర్యవైశ్య మిత్రులు చలువాది శ్రీనివాసరావు (వినాయక గుడి వెనుక ), కందుకూరి జ్యువలరీ యాజమాని కందుకూరు వెంకటేశ్వ రావు, బీసీ వెల్ఫేర్ హాస్టల్ ఎన్జీఓ కాలనీ వెల్ఫేర్ ఆఫీసర్ ఈలప్రోలు శ్రీనివాస రావు రైతు సంఘ సభ్యులు గుర్రం రాము (దెందుకూరు ), ముత్తి నేని గోపాల రావు, విశ్రాంత ఉద్యోగి ములకలపల్లి రాధాకృష్ణా, చలువాది నాగభూషణ%శీ% తదితరులు ఉచితంగా బట్టలు వితరణ చేసినారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ ఆఫీసర్ ఈలప్రోలు శ్రీనివాసరావు మాట్లాడుతూ పాతబట్టలు సేకరించటం అవి వాష్ చేసి నిరుపేదలకు అందించట%శీ% చాలా వ్యయ ప్రయాసలతో కూడిన శ్రమ అని అలాంటి కార్యక్రమం చేపట్టటం లంకా కొండయ్య సేవలు వెల కట్ట లేము అని వివరించారు. ఇందులో భాగంగా ఈ రోజు ఎన్టీఆర్ జిల్లా నుండి వచ్చిన ఒక నిరుపేద మహిళకు ఒక సంవత్సరానికి సరిపడ దుస్తులు కొండయ్య చేతుల మీదుగా అందించటం జరిగింది అని వివరించినారు. ఈ కార్యక్రమంలో లంకా సేవా ఫౌండేషన్ వాలంటీర్లు రాంబాబు, యెహోను, సంధ్య, రాధమ్మ తది తరులు పాల్గొన్నారు



## దశదినకర్మలో పాల్గొన్న నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామానికి చెందిన కొలిచెలిమ మల్లేష్,వెంకటేష్ ల తండ్రి కొలిచెలిమ నరసింహ దశదినకర్మలో పాల్గొన్న మాజీ సర్పంచ్ పిఎసిఎస్ డైరెక్టర్ సంకూరి నాగరాజు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆమిదాల రాజేందర్ గౌడ్,కడారి దయానంద్,ఆమిదాల శ్రీనివాస్ గౌడ్,ఆమిదాల బాలరాజు గౌడ్,గడ్డం రమేష్ పాల్గొనడం జరిగింది.


## ఆచార్యుల గూడెంలో చాకలి ఐలమ్మ

## విగ్రహా ఆవిష్కరణలో పాల్గొన్న గోపి రజక



జనసముద్రం న్యూస్:(సెప్టెంబర్ 29) హుజురాబాద్ ప్రతినిధి.

సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం ఆచార్యులగూడెం గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపూరి సోమన్న,మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుట్ల శ్రీనివాస్,వీరనారి ఐలమ్మ మనుమడు చిట్యాల రాంచంద్రయ్య,తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక,టీచర్ పొనుగోటి కోటయ్య,ఐలమ్మ ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు చిట్యాల శ్వేత, చిట్యాల సంపత్,జిల్లా అధ్యక్షులు గూడెపు నాగలింగం,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమరాజు ఆంజనేయులు హాజరై మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో దాదాపుగా 260 విగ్రహాల పైచిలుకు ఏర్పాటు చేసి రజక ఐక్యతను చాటిచెప్పిన రజక కులస్తులందరికీ ధన్యవాదాలు అదేవిధంగా ఎస్సీ రిజర్వేషన్ అనే ఉద్యమంలో యువత భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా యువతకు పిలిపిస్తూ రానున్న రోజుల్లో మన హక్కులకై రాజకీయ వాటాకై పోరాటాలు చేయాలని అన్నారు . ఆచార్యుల గూడెంలో ఏర్పాటు చేసిన ఐలమ్మ విగ్రహా ప్రతిష్టా పనకు ఆహ్వానించిన గ్రామ కమిటీకి ధన్యవాదాలు తెలియజేస్తూ ఆమె స్ఫూర్తిని ముందుకు తీసుకు పోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా వారు అన్నారు.కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు,గ్రామ ప్రజలు, మహిళలు యువత, మేధా వులు, ఉద్యోగులు,కళాకారులు, వృత్తిదారులు పాల్గొన్నారు.



## దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించిన నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్,29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలిచెలిమ మల్లేష్ తండ్రి కొలిచెలిమ నరసింహ దశదినకర్మలో పాల్గొని నివాళు లర్పించిన పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ ప్రస్తుత డైరెక్టర్ వాకిటి సంజీవరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గడ్డం బాల్ రెడ్డి,నాయకులు కొరిమిల్ల కృష్ణారెడ్డి,కొలిచెలిమ కృష్ణ, దయాకర్,రాజు,నర్సింగ్ రావు, నవీన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ మంత్రి తహసీల్దార్లతో ముఖాముఖీ










మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ 29: ప్రభుత్వం పక్షాన అన్నివేళలలో ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు జోడెడ్లాల పని చేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ, సమాచార శాఖమాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునచ్చారు.శామీర్ పేటలోని నల్సార్ యూనివర్సిటలో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి లో 33 జిల్లాల తహసీల్దార్లతో ముఖాముఖి కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ, సమాచార శాఖమాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసినారు. ల్యాండ్ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవిన్ మిట్టల్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం లు మంత్రిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు జోడెడ్లాల పని చేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని తహసీల్దార్లకు సూచించారు. ప్రభుత్వ శాఖలలో అన్ని శాఖల కంటే రెవెన్యూ శాఖ ప్రత్యేకమైనదని, అంతే కాకుండా అన్ని సందర్భాలలో రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక పాత్ర పోషిస్తారని మంత్రి అన్నారు. రాష్ట్రం మొత్తంలో సుమారు 972 మంది తహసీల్దార్లు ఉన్నారని, గ్రామీణ స్థాయిలో, మండల స్థాయిలో ఉండే సమస్యలను ప్రత్యక్షంగా పరోక్షంగా మీరు ఎదుర్కొంటున్న సమస్యలను మీ ద్వారా తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతోనే ఈ ముఖాముఖ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి అన్నారు. అంతే కాకుండా రెవెన్యూ చట్టాల సవరణలో క్షేత్రస్థాయిలో ఉండే సమస్యలకు మీరు ఇచ్చేసలహాలు, సూచనలను కూడా అవసరమైన మేరకు పరిగణలోనకి తీసుకుంటామని మంత్రి వివరించారు. ఏవిధంగా, ఏమి చేస్తే ప్రజలకు ఉపయోగంగా ఉంటుందో, ఏలా చేస్తే మంచి పరిష్కారం దొరుకుతుందో అన్ని విధాల ఆలోచించి రెవెన్యూ చట్టాలను సవరిస్తామన అన్నారు.ఈ ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలనే తపనతోనే నిరంతరం ఆలోచిస్తుందని, ప్రభుత్వం మీద ప్రజలకు విశ్వాసం ఉండేలా మీరు ప్రజలకు సేవలందరిచాలని మంత్రి తెలిపారు. ధరణిలోని సమస్యలతో ప్రజలు,రైతులు ఎంతగానో ఇబ్బంది పడుతున్నారని, అందుకే ముఖ్యమంత్రి ఆర్ ఓ ఆర్ చట్టాల రూపకల్పనను చేసారని మంత్రి అన్నారు. ఇక్కడ ఉన్నవారందరు ఎక్కువ శాతంరైతు కుటుంబాల నుండి వచ్చిన వారై ఉంటూరు, కనుకరైతుల సమస్యలు మీకందరికి తెలుసని, ఎవరైన రైతులు, పేదవారు ఏవైనా సమస్యలతో మీ దగ్గరికి వస్తే వారిని విసుక్కోకుండా, కనీస మర్యాదతో సౌమ్యంగా మాట్లాడాలని మంత్రి తహసీల్దార్లకు సూచించారు. రెవెన్యూ శాఖలలో ఎంత నిజాయితీగా పనిచేసిన కూడా నిందలు తప్పవు, కనుక మన అంతరాత్మను సాక్షిగా పెట్టుకొని పనులు చేయాలన్నారు. కార్యాలయాలలో సిబ్బంది కొరత, మౌళిక వసతులు, ఫర్నీచరు, ఇన్ఫ్రాస్ట్రక్చర్ లేకపోయిన మీరు అనేక సమస్యలను ఎదుర్కొంటూ కూడా ప్రభుత్వ పథకాలను ప్రజల వరకు చేరవేయడంలో, ప్రభుత్వ భూములను రక్షించడంలో మీరు ముఖ్య భూమిక వహిస్తున్నారన్నారు. అందుకనుగుణంగా మీసమస్యలను తీర్చేలా చర్యలు తీసుకుంటానని మంత్రి తెలిపారు. మీరు తప్పు చేస్తే మీకు చెడ్డపేరు వస్తుందో లేదో గాని ప్రభుత్వానికి మాత్రం చెడ్డపేరు వస్తుందని మంత్రి అన్నారు. అందువల్ల మీ స్థాయిలో ప్రజలకు దగ్గరగా ఉంటూ పాజటివ్ గా ఆలోచిస్తూ ప్రజలకు మంచి చేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని మంత్రి తహసీల్దార్లను కోరారు. ముందుగారాష్ట్రస్థాయిలోతహసీల్దార్లు తెలిపిన వారి శాఖపరమైన, వ్యక్తిగత సమస్యలను, సలహాలను సానుకూలంగా మంత్రి ఆలకించారు. వాటికి ప్రతిస్పందిస్తూ రెవెన్యూ శాఖకు పెద్దన్న లా నేను ఉంటూ న్యాయమైన మీ అందరి సమస్యలను తీరుస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ల్యాండ్ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవిన్ మిట్టల్, ఐఏఎస్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖలోనే ఈరోజు చారిత్రాత్మకమైనరోజని , నా సర్వీసు 28 సంవత్సరాలలోనే రెవెన్యూ మంత్రి తహసీల్దార్లతో ముఖాముఖీ మాట్లాడడం మొదటిసారి అని అన్నారు. గ్రామీణ స్థాయి నుండి జిల్లా స్థాయివరకు ఏశాఖలు చేయలేని పనులను సైతంరెవెన్యూ శాఖ నిర్వహిస్తుందని ప్రిన్సిపల్ సెక్రటరీ అన్నారు. మీ సమస్యలను వినడానికి, వాటికి తగురీతిలో పరిష్కరించడానికే మంత్రి విచ్చేసారని, జిల్లాల వారిగా సమస్యలను మంత్రికి వివరించాలని తహసీల్దార్లనుకోరారు.ఈ కార్యక్రమానికి సహకరించిన నల్సార్ యూనివర్సిటి వైస్ ఛాన్సలర్ కు శాలువు మెమెంటోతో మంత్రి సన్మానించారు. అనంతరం 33 జిల్లాల తహసీల్లార్లు జిల్లాల వారిగా మంత్రితో కలిసి గ్రూప్ ఫోటోలు తీయించుకున్నారు.

## సమాజ సేవే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు

## పోవాలి సామాజిక సేవలో గంధం సైదులు చేస్తున్న కృషి అభినందనీయం



మునగాల ప్రతినిధి జన సముద్రం న్యూస్ 29 ఆదివారం రోజు మునగాల హై స్కూల్ లో శ%శీ%కర కంటి ఆసుపత్రి(హైదరాబాద్) మరియు సనేలా(%ఖఅవశ్రీఖ%) హెల్త్ వారి సహకారంతో మునగాల కు చెందిన సామాజిక సేవా కార్యకర్త, సీనియర్ జర్నలిస్ట్ గంధం సైదులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మునగాల సర్కిల్ సిఐ బి రామకృష్ణారెడ్డి, కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజల కోసం కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తేవడం అభినందనీయమన్నారు. ఎంతోమంది దృష్టిలోపంతో బాధపడుతున్నారని వారి కోసం స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. అన్ని గ్రామాల్లో ఇలాంటి క్యాంపులు నిర్వహించాలని ప్రభుత్వం తరఫున కూడా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తే మరింత మందికి లబ్ధి కలుగుతుందన్నారు. మరిన్ని స్వచ్ఛంద సంస్థలు సామాజిక సేవా కార్యకర్తలు పూర్తిగా తీసుకొని పేద ప్రజలకు అవసరమైన విద్యా వైద్యం విషయంలో సహాయం అందించాలని కోరారు. మునగాలలో సామాజిక సేవా కార్యకర్త గంధం సైదులు చేస్తున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా అభినందించారు. ముందు ముందు మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని అందుకు మా సహకారం ఎల్లవేళలా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలో యువజన సంఘాలు ముందుకు వచ్చి ప్రజలు మరింత చైతన్యం తేవాలని కోరారు ఈ సందర్భంగా ఈ క్యాంపులో 150 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 30 మంది కంటి లోపం గుర్తించారు వారిని ఆపరేషన్ల కోసం ఉచితంగానే బస్సులో హైదరాబాద్ తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ మాజీ ఎంఈఓ ఓరుగంటి రవి, సామాజిక సేవా కార్యకర్త గంధం సైదులు, ప్రముఖ లెక్చరర్ తాటికొండ శ్రీనివాస్, రిటైర్డ్ హెడ్ మాస్టర్ శాఖమూరి అప్పారావు, చిల్లంచర్ల ప్రభాకర్, సీనియర్ జర్నలిస్ట్ గంధం రాము, అంకమ్మరావు, మాజీ వార్డు సభ్యులు ఎల్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము ఈదరావ్, యువజన సంఘాల నాయకులు రావులపెంట రాజ సింహం, రాయల సతీష్, తంగెళ్ల చిన్న పాల్గొన్నారు.



## దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించిన నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామానికి చెందిన కొలలిచెమ మల్లేష్ తండ్రి కొలిచెలిమ నరసింహ దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించిన నాయకులు గొట్టిముక్కల నరేందర్ రెడ్డి,కొరిమిల్ల గణేష్ రెడ్డి,పొగాకు పరమేష్,ఆమిదాల సాషిల్ గౌడ్, కొలిచిలిమ రాజు,నవీన్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## సిపిఆర్ శిక్షణ కార్యక్రమాన్ని

## నిర్వహించిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్

జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 29 శేరిలింగంపల్లి గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గుల్మోహార్ పార్క్ కాలనీలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీర తడబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో సిటిజన్ హాస్పిటల్ వారి సౌజన్యంతో సిపిఆర్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ దీపక్ పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ మనిషి శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయము గుండె ఛాతి ఊపిరితిత్తుల మధ్య ఉంటుంది గుండె ఆక్సిజన్ పోషకాల ద్వారా రక్తం శరీరంలోని అన్ని భాగాలకు రక్తం సరఫరా చేస్తుంది అంటూ మంచి అలాగే ఆహారాల ఆహార అలవాట్లను కూడా అమలు పరుచుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు షేక్ ఖాసిం ఆనంద్ మోహన్ రావు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ రామారావు కృష్ణమూర్తి ఇమామ్ హాస్టల్ ప్రతినిధి జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు



## హెచ్ క్యూ కొడంగల్ సంఘ కార్యాలయ ఆవరణయందు శ్రీయుత కటకం శివకుమార్ గుప్తా గారి అధ్యక్షతన సంఘ మహాజన సభ సమావేశం నిర్వహించడం జరిగింది.

కొడంగల్ మండల్ సెప్టెంబర్ 29 జనవరి న్యూస్.

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం హస్నాబాద్ హెచ్ క్యూ కొడంగల్ సంఘ కార్యాలయ ఆవరణయందు శ్రీయుత కటకం శివకుమార్ గుప్తా గారి అధ్యక్షతన సంఘ మహాజన సభ సమావేశం నిర్వహించడం జరిగింది ఇట్టి సమావేశంలో సంఘ యొక్క జమా ఖర్చులు లను ఆమోదించడం జరిగింది మరియు సంఘ ఆవరణయందు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక ఋణములు ఇవ్వాలని అలాగే అసైన్డ్ భూములకు కూడా ఋణములు ఇచ్చుటకు ఎం డి సి సి బి అధ్యక్షులకు,సీఈఓ గారికి విజ్ఞప్తి చేయాలని సంఘ కార్యవర్గ సభ్యులు మరియు సంఘ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సంఘ కార్యవర్గ సభ్యులు కొల్లూరు నారాయణ,నర్స్య నాయక్,ముద్దెల్లి రాఘవేందర్ రెడ్డి,చిదిరి వినోద్ కుమార్,దత్తు రెడ్డి,గతుప బుగ్గప్ప,బంటు పకీరప్ప,మాల రామప్ప,గొల్ల ఎల్లమ్మ,మాల సాయమ్మ గార్లు మరియు సంఘ సభ్యులు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# అక్టోబర్ 1 నుంచి పీజీ సీట్ల కోసం వెబ్ ఆప్షన్స్ పెట్టుకోండి

జనసముద్రం దినపత్రిక ప్రతినిధి, సెప్టెంబర్ 29, బెల్లంపల్లి: బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభమయ్యే కాకతీయ యూనివర్సిటీ పీజీ రెగ్యులర్ కోర్సుల కోసం రెండవ విడతలో భాగంగా అక్టోబర్ 1వ తేదీ నుంచి 4వ తేదీ వరకు వెబ్ ఆప్షన్స్ పెట్టుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, పీజీ కోఆర్డినేటర్ మేడ తిరుపతి తెలిపారు. ఇక్కడ ఎంఏ పొలిటికల్ సైన్స్ తో పాటు ఎంఏ ఇంగ్లీష్, ఎం.కామ్ కోర్సులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను సిపి గెట్ పిజి ఎంట్రన్స్ పరీక్షను రాసిన విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. మొదటి విడత పీజీ అడ్మిషన్లలో ఇతర పీజీ కళాశాలల్లో చేరిన విద్యార్థులు సైతం రెండవ విడత బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో




చేరడానికి వెబ్ ఆప్షన్స్ పెట్టుకోవచ్చని చెప్పారు. వివరాలకు ఈ ఫోన్ నెంబర్లలో 9959269975, 9948075400, 9959539369, 7780418194 సంప్రదించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ సూచించారు.

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేసిన నాయకులు




యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.29, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రతి వారం ఇదేవిధంగా పూలమాలలు వేసి పూజలు నిర్వహిస్తున్నారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బడుగు బలహీన వర్గాలకు మార్గదర్శకుడుగా నిలిచిన మహోన్నత వ్యక్తి చట్టాలను సవరించి ప్రతి ఒక్క కులానికి స్వేచ్ఛ ఉండాలని పోరాడిన మొట్టమొదటి వ్యక్తి కొందరివాడు కాదు అందరివాడు మనం అనునిత్యం దేవునికి ఎలాగా పూజ చేస్తాము వారానికొక్క రోజున మన హక్కులను మన రాజ్యాంగాన్ని పొందుపరిచినటువంటి బాబాసాహెబ్ అంబేద్కర్ కి పూజలుచేయడంమాకెంతోగర్వకారణమని తెలియజేశారు. ఈ సాంప్రదాయంని రాష్ట్రంలో ప్రతి ఒక్కరు అనుసరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఒగ్గు నాగరాజు,పొట్టమనోహర్,పొట్ట నరేష్,గుండె వంశీ,పాశం నరేష్,పొట్ట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని విభాగాలకు నామినేటెడ్ పదవుల్లో మహిళలకు చోటు దక్కడం హర్షణీయం

## - మంత్రి లత మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు

చొప్పదండి(జనసముద్రం న్యూస్): మంత్రి లత మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గంలో గత 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికై అహర్నిశలు పని చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మార్కెట్ కమిటీ పదవుల్లో చోటు కల్పించి తన మార్క్ చూపెట్టారని తెలిపారు. అదేవిధంగా మెయిన్ కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ సోషల్ మీడియా లాంటి అన్ని విభాగాల్లో మరియు 26 సంవత్సరాల యువకుల నుండి 84 సంవత్సరాలు సీనియర్ల వరకు అందరికి చోటు కల్పించడం హర్షణీయం అన్నారు. పార్టీకోసం కష్టపడ్డ వారికి మంచి భవిష్యత్తు ఉంటుంది అనటానికి ఇది సూచిక అని మహిళా కాంగ్రెస్



తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# PMAY లో జరిగిన అవకతవకల గూర్చి DRP కి వినతి బిజెపి



రామాపురం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్, 29 ఈరోజు భారతీయ జనతా పార్టీ (BJP) రామాపురం మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గ్రామీణ ఉపాధి కార్యాలయంలో DRP నరేష్ నాయక్ గారికి PMAY లో జరిగిన అవకతవకల గూర్చి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భగా రామాపురం మండల కన్వీనర్ గంప సుబ్బరాయుడు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా PMAY గృహాలలో అనేక రకాల అవినీతి జరిగిందన్నారు. వివాహం జరగని వ్యక్తులకు మరియు ఒకే గృహంపై మూడు బిల్లు చేసుకున్న ఘనత ఈ మండలంలోనే జరిగిందన్నారు. నిర్మాణం పూర్తి కాని గృహాలకు కూడా బిల్లు చేశారన్నారు. ఇలాంటి తప్పుడు బిల్లులు మరియు అర్హత లేని వారికి గృహాలు మంజూరు చేసిన అధికారులపై మరియు అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి గృహాలు మంజూరు చేసుకున్నా వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని బిజెపి ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. భవిష్యత్ లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు దేవపట్ల శివ, తిరుపతి గణేష్, తురక సురేష్, చంద్రశేఖర్, గంప సుబ్బరాయుడు, నాగేంద్ర, రాంబాబు, శ్రీను, రామ్మోహన్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆ ఇద్దరి కోసం NASA, SpaceX కీలక ప్రయోగం


జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 29. NASA-SpaceX శనివారం రాత్రి 10.47 గంటలకి కీలక ప్రయోగం చేసింది. బోయింగ్ స్టార్నర్ సమస్య కారణంగాISSలోనే ఉండిపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ ను తిరిగి భూమి మీదకి వారిని తీసుకొచ్చేందుకు క్ర్యూ-9 మిషన్ ను ప్రయోగించాయి.

అలాగే 5 నెలలపాటు పలు ప్రయోగాలనిమిత్తం ఇద్దరు వ్యోమగాములను ఈ ప్రయోగం ద్వారా ISSకి పంపనున్నారు. ఫ్లోరిడా లోని కేప్ కెనావెరల్ నుంచి



ప్రయోగం జరిగింది.

# చేపలు పట్టే క్రమంలో అకస్మాత్తుగా చెరువు లోతు లోకి చేరుకొన ప్రమాదవశత్తు నీటిలో మునిగి మృతి



కొడంగల్ మండల్ సెప్టెంబర్ 29 జనసముద్రం న్యూస్. గుండ్లకుంటకు చెందిన ఒక చేపలు పట్టే వ్యక్తి మాలల ఉషప్ప సన్నాఫ్ అంజిలప్ప 48 సంవత్సరాలు తెలుగు కులానికి చెందిన ఒక వ్యక్తి రాత్రి సమయంలో ఎవరికి తెలియకుండా హస్నాబాద్ చెరువులోకి రహస్యంగా చేపలు పట్టడానికి వెళ్లి చేపలు పట్టే క్రమంలో అకస్మాత్తుగా చెరువు లోతు లోకి చేరుకొన ప్రమాదవశత్తు నీటిలో మునిగి మృతి చెందినాడు మృతుని భార్య ఫిర్యాదు మేరకు కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి ఆదేశానుసారం శివరాములు గౌడ్ హెడ్ కానిస్టేబుల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

# బహుజన పార్టీ జిల్లాసమీక్ష సమావేశం..


జనసముద్రం జిల్లా ప్రతినిధి: బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుమంద ప్రభాకర్ గారి ఆదేశానుసారం ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బాసాని మహేందర్ గారి ఆధ్వర్యంలో యాదాద్రి జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది, ముఖ్య అతిథులుగా యాదాద్రి జిల్లా ఇన్చార్జ్ గంధమాల లింగస్వామి హాజరయ్యారు, రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య హాజరయ్యారు, జిల్లా అధ్యక్షులు బాసాని మహేందర్ యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులుగా గడ్డం వీరస్వామి,జిల్లా ప్రధాన



కార్యదర్శిగా కొమ్ము ప్రకాష్ , జిల్లా కోశాధికారిగా సల్ల భిక్షపతి , జిల్లా కార్యదర్శిగా కోరబోయిన పాండు,ఆలేరు అసెంబ్లీ ఇన్చార్జిగా మొరిగడి శ్రీశైలం గౌడ్ , భువనగిరి అసెంబ్లీ ఇన్చార్జిగా గుండు కృష్ణ గౌడ్,భువనగిరిఅసెంబ్లీ అధ్యక్షులుగా సుక్క శ్రీకాంత్ ,భువనగిరిఅసెంబ్లీకోశాధికారిగాబండారుజహంగీర్ నియమించడం జరిగినది, ఈ కార్యక్రమానికి ఆలేరు మండల అధ్యక్షులు సోమరిషి , పోచంపల్లి మండల అధ్యక్షుడు మీసాల సైదులు, బీబీనగర్ మండల అధ్యక్షులు రాంపల్లి నర్సింగరావు, సీనియర్ నాయకులు బూడిద రాజకుమార్ , G,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అక్షర రాష్ట్రస్థాయి పురస్కార ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీతకు ఘన సన్మానం

మునగాల ప్రతినిధి జనసముద్రం న్యూస్ 29 అక్షరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నాడు జరిగిన అక్షర ప్రతిభా పురస్కార కార్యక్రమంలో జగన్నాధపురం గ్రామానికి చెందిన ఒక్కంతుల భరత్ బాబు గత 22 సంవత్సరాలుగా విద్యా వ్యవస్థకు, పాఠశాల అభివృద్ధికి , చేసిన కృషికి వివిధ రంగాల్లో చేస్తున్న సామాజిక సేవకు, 2024 సంవత్సరానికి గాను అక్షర ఫౌండేషన్ వారి రాష్ట్రస్థాయి అక్షర ప్రతిభ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికైన సందర్భంగా వారిని శనివారం నాడు జరిగిన కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ వై. రాంకుమార్ రెడ్డి, అధ్యక్షులు నాగయ్య, ప్రధాన కార్యదర్శి



ఉపేంద్ర చారి, సుభాష్ చంద్రబోస్ ఫౌండేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు వి. భరత్ బాబు మాట్లాడుతూ ఒక రాష్ట్రస్థాయి స్వచ్ఛంద సంస్థ అక్షర పురస్కార అవార్డు ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తద్వారా ఇంకా నిబద్ధతగా పనిచేయడానికి తన వంతు సామాజిక సేవా కార్యక్రమాలు చేయడానికి ఈ అవార్డు ఎంతో ప్రేరణ కలిగిస్తుంది అని తెలిపారు. ఈ సందర్భంగా వారిని మండల విద్యాధికారి పి. వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు అక్షరా ఫౌండేషన్క ధన్యవాదములు తెలియజేసినారు.

# ఎమ్మెల్యే కుంభంఅనిల్ కుమార్ దొడ్డికి వినతిపత్రం ఇచ్చిన హమాలీలు

## హమాలీ కార్మికుల పొట్ట కొట్టొద్దు

జనసముద్రం జిల్లా ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా వ్యవసాయ మార్కెట్ యార్డు కు సివిల్ సప్లయి కార్పొరేషన్ ద్వారా వచ్చే ప్రొక్రూట్మెంట్ బియ్యాన్ని పురుగుల సాకుతో మార్కెట్ యార్డ్ కు బియ్యం రాకుండా చేసి హమాలీ కార్మికుల పొట్టలు కొట్టొద్దని, కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు యధావిధిగా బియ్యం వచ్చే విధంగా మార్కెటింగ్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చి హమాలీ కార్మికులకు జీవన ఉపాధి కల్పించి సుమారు 150 హమాలీ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ స్థానిక భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారిని కోరారు.

ఆదివారం రోజున కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డ్ హమాలీ కార్మికులకు జీవన ఉపాధి కల్పించాలని స్థానిక భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారిని హమాలీ కార్మికులతో కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ



2012 సంవత్సరంలో భువనగిరి పట్టణంలోని కిసాన్ నగర్ లో సుమారు 3 కోట్లతో వ్యవసాయ మార్కెట్ యార్డ్ గోడౌన్ నిర్మించడం జరిగిందని, నాటి నుండి నేటి వరకు 11 సంవత్సరాలుగా మార్కెట్ యార్డ్ లో బియ్యం దిగుమతి చేస్తున్నారని. కరోన నుండి మార్కెట్ యార్డ్ లో వడ్ల కొనుగోలు నిలిపివేశారని, ఇప్పుడు బియ్యం కూడా రాకుండా చేస్తున్నారని, మార్కెటింగ్ శాఖ అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని అయన డిమాండ్ చేశారు. భువనగిరిలో బీహార్ మరియు ఇతర రాష్ట్రలకు చెందిన హమాలీలు అతి తక్కువ కూలికు ఇక్కడ పనిచేయడంతో స్థానిక హమాలీలకు ఉపాధి లేకుండా పోయిందని. వచ్చే పనిని మార్కెట్ శాఖ అధికారులు రాకుండా చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేవలం ప్రైవేట్ గోడౌన్లకు లబ్ధి చేకూరే విధంగా భువనగిరి మార్కెటింగ్ శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారని అయన ఆరోపించారు. వెంటనే భువనగిరి కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డులో బియ్యం దిగుమతి చేయుటకు మార్కెటింగ్ శాక్ అధికారులు ఆదేశాలు జారీ చేయాలని ఇమ్రాన్ డిమాండ్ చేశారు.వెంటనే స్పందించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు అధికారులతో మాట్లాడి 3 రోజులలో సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, హమాలీ కార్మికులు వల్దస్ నర్సింహా, నరాల రమేష్, గజ్జి ఐలయ్య, కుంకుంట్ల బొజ్జయ్య, చంద్రయ్య, గొర్ల బాలనర్సింహా, కృష్ణ, జగన్, మల్లేష్, లింగస్వామి, ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అండగా..

## యాదాద్రి భువనగిరి ప్రెస్ (క్లబ్ )సొసైటీ



యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.29, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి టౌన్: ఆపదలో ఉన్న జర్నలిస్టులకు భువనగిరి ప్రెస్ (క్లబ్) సొసైటీ అండగా ఉంటుందని సొసైటీ ప్రధాన కార్యదర్శి గంధమల్ల రాజు,కోశాధికారి ఆరే కుమార్ అన్నారు.ఇటీవల అనారోగ్యానికి గురైన విలేకరులు దండు కృష్ణ,సుర్వంగ కుమార్ లకు సొసైటీ తరపున ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులు ఆపదలో సొసైటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.జర్నలిస్ట్ సంక్షేమం,అభివృద్ధి కోసం ప్రెస్ క్లబ్ అహర్నిశలు పనిచేస్తుందన్నారు. జర్నలిస్టులకు ఎవరికి ఏ ఆపద వచ్చినా ముందుంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి ప్రెస్ (క్లబ్) సొసైటీ కార్యవర్గ సభ్యులు కూరేళ్ల మల్లేశం,సొసైటీ సభ్యులు లక్ష్మీ నారాయణ,భువనగిరి కిషన్,గోపి మహేష్ ,మొహమ్మద్.శానుర్ బాబా,నిమ్మల సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ తండ్రి మృతి బాధాకరం



**- కిమ్స్ లో తుది శ్వాస విడిచిన పురుషోత్తం రెడ్డి**

**- నివాళులర్పించిన ఎర్నేని బాబు**

మునగాల ప్రతినిధి జనసముద్రం న్యూస్ 29 రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి మృతి చెందడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోదాడ మాజీ సర్పంచ్ వేర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. హైదరాబాదులోని వారి నివాసంలో ఆయన భౌతిక కాయాన్ని పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... వృద్ధాప్యంతో కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారని అన్నారు. వారి వెంట రావెళ్ల కృష్ణారావు, వేమూరి విద్యాసాగర్, తదితరులు సంతాప వ్యక్తం చేశారు

# రీఓరియంటేషన్ కోర్స్ ఫర్ స్కౌట్ ట్రైనర్ శిక్షణలో ప్రతిభ కనబరిచిన కంకణాల రాంరెడ్డి

కరీంనగర్(జనసముద్రం న్యూస్): చొప్పదండి మండలం చాకుంట జడ్పీ ఉన్నత పాఠశాల ఫిజిక్స్ ఉపాధ్యాయుడు అగు అసిస్టెంట్ లీడర్ ట్రైనర్ కంకణాల రాంరెడ్డి ఈ నెల 24నుండి 28వరకు ఒడిశాలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ హెడ్ క్వార్టర్ భువనేశ్వర్లో మధ్యప్రదేశ్లోని నేషనల్ ట్రైనింగ్ సెంటర్ భారత్ స్కౌట్స్




అండ్ గైడ్స్ వారి ఆధ్వర్యంలోజరిగిన రీఓరియంటేషన్ కోర్స్ ఫర్ స్కౌట్ ట్రైనర్స్ ప్రోగ్రాంలో పాల్గొని.

శిక్షణ పొంది స్కౌటింగ్ స్కిల్స్ లొ భాగముగా వాల్యూ బేస్డ్ స్కౌట్ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ చేసారు. స్కౌట్ అండ్ గైడ్స్ కు సంబందించిన అనేక అంశాలు హైక్, పెట్రోల్ మీటింగ్స్, క్యాంప్స్, బేసిక్,అడ్వాన్స స్కౌట్స్ మాస్టర్లకు శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబరినందుకు కంకణాల రాంరెడ్డిని డిప్యూటీ డైరెక్టర్ స్కౌట్ లీడర్ ట్రైనర్ స్మృతి సౌరబ్ రాయ్, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కలిప్రసాద్ మిశ్రాలు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. స్కౌటింగ్ స్కిల్స్ లో అత్యంత ప్రతిభ కనబరచి ప్రశంసా పత్రాన్ని పొందిన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మరియు తెలంగాణ స్కౌట్ ట్రైనర్ కంకణాల రాంరెడ్డిని రాష్ట్ర కార్యదర్శి అరుణ్ కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి జాన్ షామ్యూల్, జిల్లా కమీషనర్ లక్ష్మినారాయణ, రాష్ట్ర శిక్షణ అధికారి పరమేశ్వర్, జిల్లా శిక్షణ కమీషనర్ షరీఫ్ అహ్మద్ జిల్లా ఆర్గనైసింగ్ కమీషనర్ సదయ్య, కె.శ్రవణ్ కుమార్, చాకుంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు కలికోట తిరుమల్, చొప్పదండి మండల విద్యాధికారి డి.శ్రీనివాసు ఉపాధ్యాయులు యు.బాలారెడ్డి, ఏ. శ్రీనివాస్ సరోజ, అనీస్ ఫాతిమాలు ప్రత్యేకంగా అభినందించారు.

# మాజీ మంత్రి టీజీ వెంకటేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మల్లగారి శ్రీనివాస్



యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.29, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్:- ప్రముఖపారిశ్రామికవెత్త,మాజీ మంత్రి టీజీ వెంకటేష్ ని తిరుపతి శ్రీవారి సన్నిధిలో మర్యాదపూర్వకముగా కలిసిన యదాద్రి భువనగిరి జిల్లా ఆర్యవైశ్య మహసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram